జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 163 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం - 06 - అక్టోబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను.

Janam Reporter

ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మరిన్ని వివరములకు: www.janamreporter.com

9398156948

నాకు మండిందంటే అణుబాంబు వేస్తా!

తమ దేశం మీద దక్షణ కొరియాగానీ, ఆ దేశ మిత్రపక్షమైన అమెరికాగానీ దాడి చేయడానికి ప్రయత్నిస్తే నిర్దాక్షిణ్యంగా అణ్వాయుధాలు ప్రయోగిస్తామని ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ హెచ్చరించారు.

తమ దేశం మీద దక్షణ కొరియాగానీ, ఆ దేశ మిత్రపక్షమైన అమెరికాగానీ మిగతా 2లో

సచివాలయం నుంచి దూకిన డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యేలు

మహారాష్ట్ర సచివాలయంలో శుక్రవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది.

ముంబయి: మహారాష్ట్ర సచివాలయంలో శుక్రవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆదివాసీల రిజర్వేషన్లపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ సొంత వర్గం ఎమ్మెల్యేలే ఆందోళన చేపట్టారు.అయితే.. భవనానికి సేఫ్టీ నెట్ ఏర్పాటు చేసి మిగతా 2లో

రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయండి

మహారాష్ట్రలో విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ప్రస్తుతం ఉన్న 50శాతానికి మించి రిజర్వేషన్లు పెంచేందుకు రాజ్యాంగ సవరణను తీసుకురావాలని ఎన్సీపీ (ఎస్పీ) నేత శరద్ పవార్ శుక్రవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ముంబయి: మహారాష్ట్రలో విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో మిగతా 2లో

అధికారంలోకి వచ్చాక పవన్ కల్యాణ్ మారిపోయాడు

- తిరుపతి వారాహి సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యల పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు.
- త్వరలో సీఎం చంద్రబాబును కలుస్తా..
- తిరుపతి వారాహి సభలో రాహుల్ పై పవన్ వ్యాఖ్యలు
- పవన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్న షర్మిల
- పవన్ ఓ మతానికి చెందిన వేషం వేసుకున్నారంటూ విమర్శలు

తిరుపతి వారాహి సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యల పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. మీకు అధికారం శాశ్వతం అనుకోవద్దు... తిరుపతి సభలో రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని మీరు చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవి, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించదగ్గవి కావు అని స్పష్టం చేశారు. మీ మత రాజకీయాల్లోకి రాహుల్ గాంధీని లాగడాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోంది అని షర్మిల పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని తెలిపారు."అధికారంలోకి వచ్చాక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారి వేషం, భాష రెండూ మారాయి. లౌకికవాద పార్టీగా ఉన్న జనసేన రైటిస్ట్ పార్టీగా మారిందా? బాధ్యత కలిగిన పదవిలో ఉంటూ... ఒక మతానికి చెందిన వేషం వేసుకుని, ఆ మతమే ముఖ్యమని మాట్లాడుతుంటే, ఇతర మతాలకు అభద్రతా భావం ఉండదా? ఎన్నికల్లో మీకు ఇతర మతాల వారు ఓట్లు వేయలేదా? ఇతర మతాల వారికి మనోభావాలు ఉండవా?మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమైతే, అదే సిద్ధాంతానికి పవన్ కల్యాణ్ మిగతా 2లో

సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నాం

ఆదాయార్జనశాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష. కీలక ఆదేశాలు

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర సిట్‌తో విచారణకు సుప్రీంకోర్టు ఆదేశం

ఐదుగురు సభ్యులతో స్వతంత్ర దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని సూచన

సుప్రీంకోర్టు తీర్పుపై ఎక్స్ వేదికగా స్పందించిన చంద్రబాబు

సిట్ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు పేర్కొన్న ముఖ్యమంత్రి

అమరావతి: తిరుమల లడ్డూ వివాదంపై స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు.సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. "తిరుమల లడ్డూ కల్తీ ఘటనపై సీబీఐ, ఏపీ పోలీస్, ఎస్ఐఐ సభ్యులతో సిట్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం. 'సత్యమేవ జయతే', 'ఓం నమో వేంకటేశాయ'" అని సీఎం పేర్కొన్నారు. ఆదాయార్జనశాఖలపై అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షకు మంత్రులతో పాటు అధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం వస్తున్న ఆదాయంపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. అంతేకాదు చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ఆదాయంపై భారీగా దెబ్బపడిందని, ప్రస్తుతం రాష్ట్రంలో దెబ్బతిన్న ఆదాయాన్ని గాడిలో పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అందుకు ఆదాయ మార్గాలను అన్వేషించాలని ఆదేశించారు. ఆదాయం పెరిగేలా రాష్ట్రంలో మంచి విధానాలు అమలు చేయాలని చంద్రబాబు తెలిపారు.మరోవైపు జీఎస్టీ వసూళ్ల పైనా అధికారులతో చంద్రబాబు చర్చించారు. గత ఏడాది, ప్రస్తుత వార్షిక సంవత్సరంలో వసూలు చేసిన జీఎస్టీపైనా ఆరా తీశారు. జీఎస్టీ ఎగవేతలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే క్లెయిమ్‌ల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జీఎస్టీ వసూళ్లలో వచ్చే ఆర్థిక సంవత్సరం జనవరి నాటికి మెరుగైన పని తీరు కనబర్చాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు.తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర బృందంతో విచారణ జరిపించడం మిగతా 2లో

శ్రీవారికి 11వసారి పట్టువస్త్రాలు సమర్పించనున్న చంద్రబాబు

తిరుమలకు సీఎం చంద్రబాబు నాయుడు ఫ్యామిలీ చేరుకున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కుటుంబసభ్యులతో కలిసి తిరుమల వెళ్లారు.ఈ రోజు రాత్రి 8 గంటలకు స్వామివారికి సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. సీఎం హోదాలో చంద్రబాబు తిరుమల వెంకన్నకు ఇప్పటి వరకు పది సార్లు పట్టువస్త్రాలు అందజేశారు. తాజాగా 11వసారి స్వామివారికి చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. కాగా చంద్రబాబు ఫ్యామిలీ ఈ రోజు రాత్రి తిరుమలలోనే బస చేయనున్నారు. నూతనంగా నిర్మించిన వకుళామాత నూతన వంటశాలను శనివారం శనివారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఎఫ్ ఎన్ -

తప్పిదాల వల్ల ఆదాయంపై భారీగా దెబ్బపడిందని, ప్రస్తుతం రాష్ట్రంలో దెబ్బతిన్న ఆదాయాన్ని గాడిలో పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అందుకు ఆదాయ మార్గాలను అన్వేషించాలని ఆదేశించారు. ఆదాయం పెరిగేలా రాష్ట్రంలో మంచి విధానాలు అమలు చేయాలని చంద్రబాబు తెలిపారు.మరోవైపు జీఎస్టీ వసూళ్ల పైనా అధికారులతో చంద్రబాబు చర్చించారు. గత ఏడాది, ప్రస్తుత వార్షిక సంవత్సరంలో వసూలు చేసిన జీఎస్టీపైనా ఆరా తీశారు. జీఎస్టీ ఎగవేతలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే క్లెయిమ్‌ల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జీఎస్టీ వసూళ్లలో వచ్చే ఆర్థిక సంవత్సరం జనవరి నాటికి మెరుగైన పని తీరు కనబర్చాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు.తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర బృందంతో విచారణ జరిపించడం మిగతా 2లో

రూ.5వేల కోట్ల డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

దిల్లీలో వేలాది కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టయిన సంగతి తెలిసిందే.

ఈ రాకెట్‌లో తుషార్ గోయల్ పేరు ప్రముఖంగా వినిపించింది.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌పై భాజపా అగ్రనేత అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు.

దిల్లీలో వేలాది కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టయిన సంగతి తెలిసిందే. మిగతా 2లో

విజిలెన్స్ విచారణ అంటే సుబ్బారెడ్డికి వణుకొస్తుంది

తిరుమల లడ్డూ వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు

స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు

సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్న ఏపీ హోంమంత్రి అనిత

స్వతంత్ర సిట్ దర్యాప్తుతో నిజానిజాలేంటో అందరికీ తెలుస్తాయని వెల్లడి

తిరుమల) శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంపై విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ జస్టిస్ కేవీ విశ్వనాథన్ సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం సంచలన తీర్పును వెలువరించింది.శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు కోసం ఐదుగురు సభ్యులతో కూడిన కొత్త సిట్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. స్వతంత్ర సిట్ ఉంటేనే విచారణలో రాజకీయ జోక్యం ఉండదని ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ క్రమంలోనే తాజాగా సుప్రీం కోర్టు తీర్పుపై హోంమంత్రి అనిత) కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

చంద్రబాబు నిజస్వరూపాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది

చంద్రబాబు పాపం ఏపీ ప్రజలపై పడవద్దని దేవుడ్ని కోరుకుంటా

తిరుపతి లడ్డూ వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు

స్వతంత్ర సిట్ వేయాలన్న అత్యున్నత న్యాయస్థానం

టీడీపీ రాజకీయ దుర్బుద్ధిని సుప్రీంకోర్టు అర్థం చేసుకుందన్న జగన్

చంద్రబాబుకు దేవుడంటే భయం, భక్తి లేవు



తిరుమల లడ్డూ వ్యవహారంలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడుపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి విరుచుకుపడ్డారు. చంద్రబాబుకు దేవుడంటే భయం, భక్తి లేవని, దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకుంటున్న చంద్రబాబు.. రాజకీయమే ముఖ్యమన్నట్లు ప్రవర్తిస్తున్నారని

చత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్... ఏడుగురు మావోల మృతి



- దంతెవాడ-నారాయణపూర్ సరిహద్దులో కాల్పుల మోత
- నెత్తురోడిన అబూజ్ మాఢ్ అటవీప్రాంతం
- భారీగా ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్న పోలీసులుల
- ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. పోలీసుల ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు.
- దంతెవాడ-నారాయణపూర్ సరిహద్దులోని అబూజ్ మాఢ్ అటవీప్రాంతంలో ఈ ఎన్ కౌంటర్ జరిగింది.

ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. పోలీసుల ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. దంతెవాడ-నారాయణపూర్ సరిహద్దులోని అబూజ్ మాఢ్ అటవీప్రాంతంలో ఈ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు భారీగా ఆటోమేటిక్ ఆయుధాలను, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.కాగా, మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైన కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. కేంద్ర బలగాలు, చత్తీస్ గఢ్ పోలీసులతో కూడిన సంయుక్త కార్యాచరణ బృందం ఈ కాల్పుల్లో పాల్గొంది. భద్రతా బలగాలకు ఎలాంటి హాని జరగలేదని ఓ అధికారి తెలిపారు.ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మళ్లీ తుపాకుల మోత మోగింది. మిగతా 2లో

ఏదైనా పథకాన్ని ఆపి అయినా ఈ హామీలు నెరవేరుస్తాం

- రుణమాఫీ గురించి పట్టించుకోని పార్టీలు మాట్లాడుతున్నాయని విమర్శ
- అన్ని సబ్సిడీ పథకాలను పునరుద్ధరిస్తామన్న మంత్రి
- రైతుకు ఇబ్బంది కలగవద్దని రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారన్న మంత్రి
- రుణమాఫీ చేసి తీరుతాం.. ఏ ఒక్క రైతు అధైర్యపడొద్దు

ఆర్థికంగా కష్టమైనా... ఏదైనా ఒక పథకాన్ని ఆపి అయినా సరే రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమాను అమలు చేస్తామని తెలంగాణ మిగతా 2లో

జగన్ తన ముఠా సభ్యులతో దొంగ ఉత్తరాలు రాయిస్తున్నారు

జగన్ నివాసంలోని ఫర్నీచర్‌పై ప్రభుత్వానికి వైసీపీ లేఖ

మాజీ సీఎం వైఎస్

జగన్మోహన్ రెడ్డి నివాసంలోని ఫర్నీచర్‌పై మిగతా 2లో

ఏదైనా పథకాన్ని ఆపి అయినా ఈ హామీలు నెరవేరుస్తాం

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రుణమాఫీ కాలేదంటూ కేటీఆర్ విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ... గతంలో రుణమాఫీ గురించి పట్టించుకోని పార్టీలు ఇప్పుడు మాట్లాడుతున్నాయని విమర్శించారు. రైతులు ఆదరిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఏదైనా పథకాన్ని ఆపి అయినా సరే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. అన్ని సబ్సిడీ పథకాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.రైతులకు కచ్చితంగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. ఏ ఒక్క రైతు అధైర్యపడవద్దన్నారు. దేశంలో ఎక్కువ పంటలను సాగు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణయే అన్నారు. మన రాష్ట్రంలో ఒక కోటి 45 లక్షల టన్నుల వరి ధాన్యం పండిస్తున్నట్లు చెప్పారు. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు చెప్పారు.రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ గురించి పట్టించుకోని పార్టీలు ప్రస్తుతం మాట్లాడుతున్నాయని మండిపడ్డారు. రైతన్నల ఆదరణతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పుకొచ్చారు. కష్టమైనా.. ఒక పథకాన్ని ఆపైన సరే రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తామని మరోసారి స్పష్టంచేశారు.

చత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్... ఏడుగురు మావోల మృతి

నారాయణ్‌పుర్- దంతెవాడ సరిహద్దుల్లో శుక్రవారం ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు వెల్లడించారు.బస్తర్ రేంజ్‌లోని దంతెవాడ, నారాయణ్‌పుర్ జిల్లాల సరిహద్దుల్లో ఉండే అబూజ్‌మడ్ దండకారణ్యంలో మావోయిస్టులు నక్కినట్లు సమాచారం అందింది. దీంతో భద్రతా సిబ్బంది ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలోనే మధ్యాహ్నం సమయంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులకు దిగారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు.ఘటనాస్థలంలో ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అంతేగాక భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణ్‌పుర్- దంతెవాడ సరిహద్దు అటవీ ప్రాంతంలో ఇవాళ(శుక్రవారం) తుపాకుల మోత కలకలం రేపింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోలు మృతిచెందినట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసులు వెల్లడించారు.చత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ, నారాయణ్‌పుర్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతం అబూజ్‌మడ్‌లో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ఈ మేరకు ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇవాళ మధ్యాహ్న సమయంలో భద్రతా దళాలు, మావోలకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఒకరిపై ఒకరు తూటాల వర్షం కురిపించుకుంటూ ఇరువర్గాలు భీకరంగా పోరాడుతున్నాయి.ఎదురు కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను ఘటనా స్థలంలో గుర్తించినట్లు భద్రతా దళాలు తెలిపాయి. అలాగే మృతుల నుంచి భారీఎత్తున ఆటోమేటెడ్ ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భద్రతా దళాలు తెలిపాయి.

అమరావతి నుంచి పోర్టుకు జలమార్గం..

ప్రతిపాదనపై సీఎం సానుకూలత

సిద్ధం అవుతుందన్నారు. బుధవారం మచిలీపట్నం వచ్చిన చంద్రబాబు నగర అభివృద్ధితో పాటు, పోర్టు పనులు వేగవంతం చేసేందుకు ఆదేశాలు ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. షెడ్యూల్‌లో లేకపోయినా పోర్టు పనులను సందర్శించడం ద్వారా ముఖ్యమంత్రి మచిలీపట్నం నుంచే ఆకస్మిక తనిఖీలకు నాంది పలికారన్నారు.300 ఎకరాలకు పైగా ఆస్తులున్న ఆంధ్రా జాతీయ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుందన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో ప్రముఖులైన ముట్నూరి కృష్ణారావు, కోపల్లె హనుమంతరావు, డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యలు ప్రజా సహకారంతో కళాశాలను ఏర్పాటు చేస్తే ముంబయి నటి జత్వాని కాదంబరి కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి అక్రమంగా కళాశాల ఆస్తులు అనుభవిస్తున్నారన్నారు. ప్రజలకు చెందాల్సిన ఆస్తి అన్యాక్రాంతం అవడంపై దీర్ఘకాలంగా పోరాటం చేస్తూనే ఉన్నామని, తాజాగా చంద్రబాబు హామీతో త్వరలో ఇవి ప్రభుత్వపరం కానుందన్నారు. ఈ కళాశాలలో గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రోల్డ్‌గోల్డ్ పరిశ్రమకు సంబంధించి ఎంఎస్ఎంఈ క్లస్టర్ల ద్వారా అభివృద్ధి చేయడంతో పాటు డిజైనింగ్‌లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. చిరకాల వాంఛగా ఉన్న మచిలీపట్నం-రేపల్లె రైల్వేలైన్ ఏర్పాటుకు అడుగులు ముందుకు పడుతున్నాయన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, పాషా తదితరులు పాల్గొన్నారు.

రూ.5వేల కోట్ల డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

ఈ రాకెట్‌లో తుషార్ గోయల్ పేరు ప్రముఖంగా వినిపించింది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌పై భాజపా అగ్రనేత అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ డ్రగ్స్ వ్యవహారంలో హస్తం పార్టీ నేత ప్రమేయం ఉండటం సిగ్గుచేటని తీవ్రంగా మండిపడ్డారు.''ఒకపక్క 'డ్రగ్స్ ఫ్రీ ఇండియా' కోసం మోదీ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఉత్తర భారత్‌లో పట్టుబడిన డ్రగ్స్‌లో కాంగ్రెస్ నేత ప్రమేయం ఉండటం సిగ్గుచేటు. ప్రమాదకరం. కాంగ్రెస్ పాలనలో పంజాబ్, హరియాణా, మొత్తం ఉత్తర భారతంలోని యువత ఈ మాదకద్రవ్యాల వల్ల ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నారో చూశాం. ఒకవైపు మోదీ.. యువతను క్రీడలు, ఆవిష్కరణలు, విద్యవైపు ప్రోత్సహిస్తుంటే, వారిని కాంగ్రెస్ డ్రగ్స్ ప్రపంచం వైపు మళ్లించాలని అనుకుంటోంది. డ్రగ్ డీలర్ల రాజకీయ పలుకుబడితో సంబంధం లేకుండా ఆ నెట్‌వర్క్ ఎక్కడున్నా మోదీ ప్రభుత్వం పెకిలించి వేస్తుంది" అని ఎక్స్ వేదికగా అమిత్ షా స్పందించారు. మరోపక్క కాంగ్రెస్ మాత్రం అతడితో తమకు ఎలాంటి సంబంధం లేదని, రెండేళ్ల క్రితమే పార్టీ నుంచి బహిష్కరించామని భాజపా ఆరోపణలను తోసిపుచ్చింది.ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలోనే పెద్ద ఎత్తున మత్తు పదార్థాలు పట్టుబడిన సంగతి తెలిసిందే. ఏకంగా రూ.5 వేల కోట్ల విలువైన డ్రగ్స్‌ను ఢిల్లీ పోలీసులు పట్టుకున్నారు. దీనిపై కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. దేశంలోని యువతను డ్రగ్స్‌తో నిండిన చీకటి ప్రపంచంలోకి కాంగ్రెస్ నడిపిస్తోందని ధ్వజమెత్తారు.

నాకు మండిందంటే అణుబాంబు వేస్తా!

దాడి చేయడానికి ప్రయత్నిస్తే నిర్దాక్షిణ్యంగా అణ్వాయుధాలు ప్రయోగిస్తామని ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ హెచ్చరించారు.'ఒకవేళ శత్రువులు మా దేశ సార్వభౌమాధికారాన్ని ఆక్రమించేలా సాయుధ బలగాలను ఉపయోగించేందుకు ప్రయత్నిస్తే వాటిపై నిస్సంకోచంగా అణ్వాయుధాలతో దాడి చేస్తాం' అని కిమ్ పేర్కొన్నట్లు ఓ వార్తా సంస్థ పేర్కొంది. ఉత్తర కొరియా రాజధాని పాగ్యాంగ్‌లోని ప్రత్యేక దళాల సైనిక శిక్షణ స్థావరాన్ని కిమ్ సందర్శించిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ఈమధ్య దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ 'ఒకవేళ ఉత్తర కొరియా మాపై అణ్వాయుధాలను ప్రయోగిస్తే అమెరికా కూటమితో కలిసి ఎదుర్కొంటాం. ఆ రోజుతో ఉత్తర కొరియాలో కిమ్ పాలన ముగుస్తుంది' అని వ్యాఖ్యానించారు.ఇందుకు బదులు ఇస్తూ కిమ్ పై వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈమధ్యకాలంలో ఉత్తర కొరియా, దక్షిణ కొరియాల మధ్య సంబంధాలు మరింత దారుణమైన స్థితికి చేరుకున్నాయి. గత కొన్ని నెలలుగా ఉత్తర కొరియా వేల సంఖ్యలో చెత్త బెలూన్లను దక్షిణ కొరియా వైపు వదులుతోంది.

సచివాలయం నుంచి దూకిన డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యేలు

ఉండటంతో వారు అందులో పడిపోయారు. పోలీసులు వెంటనే వారిని రక్షించారు. గిరిజన తెగ అయిన ధంగర్ కమ్యూనిటీని షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ) రిజర్వేషన్ కేటగిరీలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ వారు ఈ చర్యకు పాల్పడినట్లుగా సచివాలయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయండి

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ప్రస్తుతం ఉన్న 50శాతానికి మించి రిజర్వేషన్లు పెంచేందుకు రాజ్యాంగ సవరణను తీసుకురావాలని ఎన్సీపీ (ఎస్పీ) నేత శరద్ పవార్ శుక్రవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కోటా కోసం ఉద్యమం చేస్తున్న మరాఠాలకు రిజర్వేషన్లు మంజూరుచేసే సమయంలో ఇతరవర్గాల రిజర్వేషన్లకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రిజర్వేషన్లపై పరిమితి 50శాతం ఉందన్నారు. కాగా తమిళనాడులో 78 శాతం(వివిధ వర్గాలకు కోటా) ఉంటే, మహారాష్ట్రలో 75 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ కూడా కోటా పరిమితిని పెంచేందుకు కేంద్రం రాజ్యాంగ సవరణను తీసుకువస్తే దానిని తాము స్వాగతిస్తామని శరద్‌పవార్ అన్నారు.ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష కూటమి మహావికాస్ అఘాడి(ఎంవీఎ) నేతల మధ్య సీట్ల పంపకంపై చర్చలు వచ్చేవారం కూడా కొనసాగుతాయన్నారు. వీలైనంత త్వరగా చర్చలు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వంలో మార్పు తీసుకురావడానికి ప్రజలు సానుకూలంగా ఉన్నారని, తాము వారి మనోభావాలను గౌరవిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాకర్షక పథకాలతో వరాల జల్లు కురిపిస్తూనే ఇతర కార్యక్రమాలకు రావాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు.ప్రస్తుతం మహారాష్ట్రలో భాజపా, శివసేన(శిందే), ఎన్‌సీపీ(అజిత్ పవార్)లతో కూడిన మహాయుతి అధికారంలో ఉంది. ఎంవీఎం భాగస్వామ్య పార్టీలైన ఎన్సీఎ, ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేన(యూబీటీ), కాంగ్రెస్ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసి.. రాష్ట్రంలోని 48 స్థానాలకు గాను 30 స్థానాలు గెలుచుకున్నాయి. కాగా నవంబర్‌లో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. విపక్షాలు చాలాసార్లు తనకు ప్రధానమంత్రి కుర్చీని ఆఫర్ చేశాయని నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలను పవార్ కొట్టిపడేశారు. తాము అలాంటి ఆఫర్లేమీ చేయలేదని.. పార్టీలో అవసరమైనంతమంది ఎమ్మెల్యేలే లేనప్పుడు అలాంటి ఆఫర్ ఎలా చేస్తామని ప్రశ్నించారు.అయితే కాంగ్రెస్ ఇప్పటికే సార్వత్రిక సమరం కోసం భారీ హామీలతో మ్యానిఫెస్టో విడుదల చేసింది. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లపై ప్రస్తుతం అమల్లో ఉన్న 50 శాతం పరిమితిని పెంచేలా రాజ్యాంగ సవరణ చేపడతామని హామీ ఇచ్చింది. ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) అందించే 10% కోటాను అన్ని కులాలు, వర్గాల వారికి ఎలాంటి వివక్ష లేకుండా అమలుచేస్తామని తెలిపింది.

శ్రీవారికి 11వసారి పట్టువస్త్రాలు సమర్పించనున్న చంద్రబాబు

మంచిదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ పేర్కొన్నారు. ఇందులో ఇద్దరు సీబీఐ, ఇద్దరు రాష్ట్ర పోలీసు అధికారులు, ఒక ఫుడ్ సేఫ్టీ అధికారి ఉండాలని సూచించారు. ఇక అత్యున్నత న్యాయస్థానం తీర్పును సీఎం చంద్రబాబు స్వాగతించారు. సిట్ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై దర్యాప్తునకు సీబీఐ, ఏపీ పోలీసులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను స్వాగతిస్తున్నాను. సత్యమేవ జయతే. ఓం నమో వేంకటేశాయ" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.తిరుమలలో కొలువైన కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమైనాయి. శనివారం ఉదయం తిరుమల శ్రీవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. అందుకోసం శుక్రవారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుమలకు బయలుదేరారు. అయితే ఈ విమానం అనుకున్న సమయాని కంటే.. దాదాపు 30 నిమిషాలు ముందే బయలుదేరింది. దీంతో సీఎం చంద్రబాబు రేణుగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు.రేణుగుంట విమానాశ్రయం నుంచి నేరుగా తిరుమలకు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. రాత్రికి తిరుమలలోనే చంద్రబాబు బస చేయనున్నారు. ఇక శ్రీవారికి పట్టు వస్త్రాల సమర్పణ అనంతరం పెద్ద శేష వాహనంలో స్వామి వారి ఉత్సవంలో సీఎం పాల్గొనున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు అమరావతికి తిరిగి పయనమవ్వనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసలు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం దాదాపు మూడు నెలల కిత్రం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో సీఎం బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు తొలిసారిగా కులదైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్నారు. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.ఈ నేపథ్యంలో లడ్డూకి పరీక్షలు నిర్వహించగా.. కల్తీ జరిగినట్లు ఎన్‌డీడీబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరపాలని నిర్ణయించారు. అందులోభాగంగా సర్వ శ్రేష్ట త్రిపాఠి సారథ్యంలో సిట్‌ను ఏర్పాటు చేశారు. మరోవైపు తిరుపతి లడ్డూ కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంపై టీటీడీ బోర్డ్ మాజీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.దాంతో ఈ వ్యవహారంపై జస్టిస్ బీ ఆర్ గవాయ్, కే.వీ. విశ్వనాథన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. ఆ క్రమంలో శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఐదుగురు సభ్యులతో కూడిన స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సిట్‌లో సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం తరఫున ఇద్దరు పోలీస్ ఉన్నతాధికారులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండాలని సూచించింది. ఈ స్వతంత్ర్య దర్యాప్తు సిట్‌ను సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడించింది.

చంద్రబాబుకు దేవుడంటే భయం, భక్తి లేవు

తాడేపల్లిలోని తన నివాసంలో ఈ రోజు (శుక్రవారం) మీడియాతో మాట్లాడిన జగన్.. ''చంద్రబాబు వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పు బట్టింది. ఆయన ప్రభుత్వం వేసిన సిట్‌ను కూడా ధర్మాసనం రద్దు చేసింది. మత విశ్వాసాలను ఎలా రెచ్చగొడుతున్నారో సుప్రీం కోర్టు అర్థం చేసుకుంది. చంద్రబాబు నిజస్వరూపం సుప్రీం కోర్టు ఎత్తి చూపింది. కల్తీ నెయ్యి వాడలేదని ఈవో చెబుతున్నా.. రాజకీయ దుర్బుద్ధితో జంతువుల కొవ్వు కలిసిందని బాబు ప్రచారం చేశారు. ఆయన తిరుమల పవిత్రతను దెబ్బతీసి అపవిత్రం చేశారు. చంద్రబాబు, ఈవో ప్రకటనలు విరుద్ధంగా ఉన్నాయి. దేవుడంటే బాబుకు భయం, భక్తి లేవు. సుప్రీం కోర్టు వ్యాఖ్యలు, ఆదేశాలను బాబు వక్రీకరిస్తున్నారు. చంద్రబాబును సుప్రీంకోర్టు తిడితే ఆ విషయంలో కూడా మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బావ, బాబాయ్, మామ అంటూ వక్రీకరిస్తున్నారు. రాజకీయమే ముఖ్యమన్నట్లు చంద్రబాబు ప్రవర్తిస్తున్నారు" అంటూ విమర్శలు గుప్పించారు.అలాగే తిరుపతి టెండరింగ్ వ్యవస్థ చాలా గొప్పదని, నాణ్యత లేని ట్యాంకర్లను వెనక్కి పంపడం పెద్ద విషయం కాదని, చంద్రబాబు హయాంలో 14 సార్లు ట్యాంకర్లను వెనక్కి పంపించారని, తమ హయాంలో కూడా 18 సార్లు వెనక్కి పంపడం జరిగిందని జగన్ తెలిపారు. ఇది కచ్చితంగా కోట్ల మంది భక్తుల మనోభావాలతో ఆడుకోవడమేనని ఆక్షేపించిన జగన్.. ఇచ్చిన హామీలు అమలు చేయలేక, దాని నుంచి ప్రజలను డైవర్ట్ చేయడానికే ఇలా లడ్డూ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారని విమర్శించారు. చంద్రబాబు వెంటనే తాను తప్పు చేశానని ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో... మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. చంద్రబాబు నిజస్వరూపాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపిందని అన్నారు. రాజకీయ దుర్బుద్ధితో ఎలా రెచ్చగొడుతున్నారో సుప్రీంకోర్టు అర్థం చేసుకుంది కాబట్టే... దేవుడ్ని రాజకీయాల్లోకి లాగొద్దు, రాజకీయ డ్రామాలు చేయొద్దు అని స్పష్టమైన వ్యాఖ్యలు చేసిందని వివరించారు. చంద్రబాబు స్వయంగా వేసుకున్న సిట్ ను సైతం రద్దు చేసిందని తెలిపారు. లడ్డూలో జంతు కొవ్వు కలిసిందని ఆరోపించడం ద్వారా చంద్రబాబు తిరుమల పవిత్రతను, స్వామివారి విశిష్టతను మంటగలిపాడని, కోర్టులు సైతం చంద్రబాబుకు మొట్టికాయలు వేశాయని విమర్శించారు. కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ చంద్రబాబు పద్ధతి ప్రకారం అబద్ధాలు ఆడాడని, చంద్రబాబు స్వయంగా నియమించుకున్న టీటీడీ ఈవోనే చంద్రబాబు మాటలకు విరుద్ధంగా లడ్డూలపై ప్రకటన చేశాడని జగన్ వెల్లడించారు. ఇన్ని ఆధారాలు కనిపిస్తుంటే ఎవరైనా కొద్దో, గొప్పో సిగ్గుపడతారని... దేవుడి విషయంలో ఇలా తప్పుడు ప్రచారం చేస్తున్నందుకు భయం, భక్తి ఉన్న వ్యక్తి అయితే అతడిలో పశ్చాత్తాపం అనేది రావాలని పేర్కొన్నారు. ప్రజలకు క్షమాపణ చెప్పేందుకు ముందుకు రావాలని అన్నారు. కానీ చంద్రబాబు ఎలాంటివాడంటే... పశ్చాత్తాపం ఉండదు, దేవుడంటే భయం ఉండదు, భక్తి ఉండదు అని జగన్ వ్యాఖ్యానించారు. ఇప్పటికీ టీడీపీ తన సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూనే ఉందని మండిపడ్డారు. "నాకు ధర్మారెడ్డి బావ అంట... కరుణాకర్ రెడ్డి మామ అంట... టీడీపీ ట్వీట్ చూస్తే ఆశ్చర్యం వేస్తోంది. సుప్రీంకోర్టు చంద్రబాబు మీద అక్షింతలు వేస్తే... జగన్ పాపం పండిందని, జగన్ పై సుప్రీంకోర్టు సీరియస్ అని ట్వీట్ చేశారు. అబద్ధాలు చెప్పడానికి మనుషులు ఏ స్థాయికి దిగజారుతారో అనిపిస్తుంది. మనిషన్నాక దేవుడంటే భయం, భక్తి ఉండాలి... చంద్రబాబును సుప్రీంకోర్టు ఆక్షేపించిందన్న విషయాన్ని జాతీయ మీడియా మొత్తం కథనాలు ఇచ్చింది... అందరూ ఈ విధంగా చంద్రబాబును తిడుతున్నా గానీ... టీడీపీ సోషల్ మీడియా దాన్ని కూడా వక్రీకరిస్తోంది" అని జగన్ మండిపడ్డారు.తిరుమల ప్రతిష్టను సీఎం చంద్రబాబు అపవిత్రం చేశారని అన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని కోర్టు చెప్పినా దురుద్దేశంతో ఇంకా అసత్య ప్రచారాలు చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. లడ్డూ విషయంలో జరిగింది అబద్ధమని తెలిసినా పవన్ కల్యాణ్ దానికి రెక్కలు కట్టారని ఆరోపించారు. అబద్ధాలతో తిరుమల విశిష్టతను దెబ్బతీయడమేనా సనాతన ధర్మం అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూ విషయంలో కూటమి నేతలు చెబుతున్న అబద్ధాలపై వైఎస్ జగన్ స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. తప్పును గుడ్డిగా సమర్థిస్తూ సనాతన ధర్మమని చెప్పుకోవడం ధర్మమా. ఇది అబద్ధమని తెలిసినా దానికి పవన్ రెక్కలు కట్టారు. తిరుమల శ్రీవారి విశిష్టతను దెబ్బతియడంలో పవన్ కూడా భాగమయ్యాడు. సనాతన ధర్మమంటే పవన్‌కు తెలుసా?. దేవుడిని సైతం రాజకీయాలకు వాడుకునే బుద్ధి చంద్రబాబుకు ఉంది. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామితో వీళ్లు ఆడుకుంటున్నారు. వాళ్లకు వెంకన్న స్వామే మొట్టికాయలు వేస్తారు. వెంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే మామూలుగా ఉండదు. తెలిసి తెలిసి వెంకటేశ్వర స్వామితో ఆటలా? అని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలతో చంద్రబాబు ఆడుకుంటున్నారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని కోర్టు చెప్పింది. రాజకీయ డ్రామాలు చేయవద్దని హెచ్చరించింది. చంద్రబాబు మంచి వ్యక్తి అయితే ఆధారాలను చూసి సిగ్గుపడాలి. అబద్ధాలు చెప్పడంలో వీళ్లు దిగజారిపోతున్నారు. చెప్పిన అబద్ధాన్నే మళ్లీ మళ్లీ చెబుతున్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు చేసిన పాపానికి దేవుడి కోపం ఆంధ్ర రాష్ట్ర ప్రజల మీద పడవద్దని వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నాను.

అధికారంలోకి వచ్చాక పవన్ కల్యాణ్ మారిపోయాడు

డబుల్ ఏజెంట్ గా మారాడు. ప్రధాని మోదీ డైరెక్షన్ లో యాక్టింగ్ చేసే మీకు రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతికత లేదు. గోద్రా, మణిపూర్ లో ఊచకోత కోసింది బీజేపీ పార్టీ కాదా? అలాంటి పార్టీకి మద్దతిస్తున్న మీరు లౌకికవాదం పాటించాలని చెబితే నమ్మమంటారా? దేశంలో ప్రేమ, సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అలాంటి వ్యక్తిపై వ్యాఖ్యలు చేయడం తగదు... మీ స్థాయిని దిగజార్చుకోవద్దు" అని షర్మిల స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు.శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ అంశంపై త్వరలోనే అఖిలపక్షంతో వెళ్లి సీఎం చంద్రబాబును కలుస్తామని కీలక ప్రకటన చేశారు. రాహుల్ గాంధీని విమర్శించే నైతిక హక్కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు లేదని షర్మిల సీరియస్ అయ్యారు. ప్రధాని మోదీ డైరెక్షన్‌లో పవన్ కల్యాణ్ నటిస్తున్నారని విమర్శించారు. తిరుమల లడ్డూ వివాదంపై స్పెషల్ సిట్‌ను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. సెక్యూలర్ పార్టీగా ప్రారంభమైన జనసేన.. ఇప్పుడు పూర్తిగా రైటిస్ట్‌గా మారిందని సెటర్లు వేశారు. అంతకుముందు సోషల్ మీడియా వేదికగా షర్మిల కీలక ట్వీట్ పెట్టారు.'అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారి వేషం, భాషా రెండు మారాయి. సెక్యూలర్ పార్టీగా ఉన్న జనసేన కాస్త రైటిస్ట్ పార్టీగా మారిందా..?. బాధ్యత కలిగిన పదవిలో ఉండి, ఒక మతానికి చెందిన వేషాన్ని వేసుకుని, ఆ మతమే ముఖ్యమని మాట్లాడుతుంటే... ఇతర మతాలకు అభద్రతాభావం ఉండదా..? ఎన

ఓ వ్యక్తిని చంపిన కేసులో నలుగురికి జైలు శిక్ష

వివరాలు వెల్లడించిన దారురు సీఐ

భీమ్ కుమార్, కోట్ పల్లి ఎస్సై స్రవంతి

కోట్ పల్లి (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : మిస్సింగ్ అయిన ఓ వ్యక్తిని అతి కిరాతకంగా చంపిన సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై దారుర్ సర్కిల్ కార్యాలయంలో సీఐ భీమ్ కుమార్, కోటపల్లి ఎస్సై స్రవంతితో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి, వివరాలను వెల్లడించారు... కోటపల్లి మండలం అన్నా సాగర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి 25.9. 2024 నాడు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేకపోయాడు. మూడు రోజులపాటు శ్రీకాంత్ తండ్రి నర్సింలు స్నేహితుల, బంధువుల వద్ద ఫోన్లు చేసి కనుగొన్నాడు ఎంతకీ ఆచూకీ లభించక పోగా.. 28.9.2024 రోజు కోటపల్లి పోలీస్ స్టేషన్లో తన కొడుకు శ్రీకాంత్ కనబడుటలేదు అని మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చారు. దీంతో మ్యాన్ మిస్సింగ్ కేసు గా నమోదు చేసి కోటపల్లి పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. శుక్రవారం ఉదయం ఎన్ బంధయ్య అను వ్యక్తి పోలీసులకు ఫోన్ చేసి శ్రీకాంత్ అనే వ్యక్తిని సౌట మల్లేశం, మొల్ల బందేల్లి, బంటు బందేల్లి, అంజప్పలు చంపినామని ఒప్పుకున్నారని ఎస్ఐ స్రవంతికి ఫోన్ చేసి చెప్పగా, వెంటనే బంద్ అయ్యే ఇంటికి ఎస్సై స్రవంతి చేరుకుని... వారిని విచారించగా అందులో సవట మల్లేశం అను వ్యక్తి తమ గ్రామం అన్నాసాగర్ కు చెందిన అనితతో అక్రమ సంబంధం ఉంది. అంతకుముందు శ్రీకాంత్ అనే వ్యక్తితో అనేక అక్రమ సంబంధం ఉండడంతో మల్లేశం అను నేను అక్రమ సంబంధం పెట్టుకున్న విషయాన్ని శ్రీకాంత్ గమనించి నన్ను (మల్లేశం), అనితను చంపుతానని వార్నింగ్ ఇచ్చాడు. దీంతో అనిత నేను కలిసి శ్రీకాంత్ను అంతమొందించాలని ప్లాన్ చేసుకున్నాము. చౌట మల్లేశం అను నేను శ్రీకాంత్ను చంపేందుకు జిన్నారం గ్రామానికి చెందిన మొల్ల బందేల్లి ని సాయం కోరాను. అందుకు బందేల్లి సరే అని ఒప్పుకుని, 25 9 2024 రోజు శ్రీశాంత్ నో చంపుదామని మొల్ల బందేల్లికి చెప్పగా జిన్నారం గ్రామానికి చెందిన బంటు బందేల్లి తీసుకొని ఇటునుండి లింగంపల్లి చౌరస్తా వద్దకు వస్తాను, నువ్వు (సౌట మల్లేశం) అంజప్పలు కలిసి శ్రీకాంతును తీసుకొని లింగంపల్లి చౌరస్తా వద్దకు రావాలని బందేల్లి చెప్పాడు. లింగంపల్లి చౌరస్తా వద్ద అందరూ కలిసి బంటు బందేల్లికి సంబంధించిన జైలో కారు నంబరు కారులో వెళుతూ మార్గమధ్యలో శ్రీకాంత్ అనే వ్యక్తికి బాగా తాగించి జాడి మల్కాపూర్ జలపాతం రాగానే సౌటా మల్లేశం అనే వ్యక్తి జేబులో ఉన్న తాడు తీసుకొని శ్రీకాంత్ మెడకు చుట్టి గట్టిగా లాగడంతో శ్రీకాంత్ కాళ్లు చేతులు కొట్టుకొని మృతి చెందాడు. ఆ తర్వాత జలపాతం లో వేసి వచ్చామని నలుగురు ఒప్పుకున్నారు. ఈ విషయమై శ్రీకాంత్ శవాన్ని జలపాతం లో వెతకగా ఎక్కడ లభించలేదు. శ్రీకాంత్ను చంపినామని ఒప్పుకున్న చౌట మల్లేశం, మొల్ల బందెల్లి, బంటు బందేల్లి, అంజప్పలు ఒప్పుకోగా వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ తో తరలిస్తున్నామని దారుర్ సీఐ భీమ్ కుమార్, ఎస్సై స్రవంతిలు తెలిపారు.

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో దివంగత నేత మాజీ కేంద్రమంత్రి జి.వెంకటస్వామి జయంతి వేడుకలు జరిగాయి..

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : సైబరాబాద్ సీపీఓలో కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి జయంతి వేడుకలు కేంద్ర మాజీ మంత్రి, భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్సి) సీనియర్ నాయకుడు దివంగత నేత గడ్డం వెంకటస్వామి జయంతి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో రాష్ట్ర కార్యక్రమంగా జరిగింది.సైబరాబాద్ ఏడీసీపీ అడ్మిన్ రవిచందన్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి జి. వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1929 అక్టోబర్ 5న జన్మించిన జి. వెంకటస్వామి పెద్దపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ 14వ లోక్సభలో పార్లమెంటు సభ్యునిగా పనిచేశారు. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు జి. వెంకటస్వామి.

జూలపల్లి మండల కేంద్రంలో ఘనంగా కాకా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

జూలపల్లి, (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : జూలపల్లి మండల కేంద్రంలో వివేక్ యువసేన అధ్యక్షుడు పాటకుల మహేష్ ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ధూళికట్ట సహకార సంఘం చైర్మన్ వేణుగోపాలరావు మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధుడు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ వీరుడు, సింగరేణి బాంధవుడు కార్మిక పక్షపాతి, అణగారిన వర్గాల ప్రతినిధి, పదవులకు వర్ణ తెచ్చిన గొప్ప వ్యక్తి వెంకటస్వామి అని వర్ణించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్, ఎ ఎం సి ఉపాధ్యక్షులు కొమ్మ పోచాలు, శాతాల కాంతయ్య, దండే వెంకటేశం, అమరగని లింగయ్య,బండి స్వామి, సిరికొండ కొమురయ్య,కన్నం భరత్,జెట్టి సతీష్,ఎండి గౌస్ పాషా,ఫకీర్ మహమ్మద్,ఈర్ల స్వామి,కట్ల రాజేశం,చింతమల్ల వీరయ్య,రామయ్యా,చిదురు శ్రీనివాస్ పలనాటి రవి,కృష్ణ, కొమురయ్య, లక్ష్మన్, మహేందర్, సాయి,రాయమల్, నవీను ,అజయ్ ,ప్రణయ్, సంపత్, నాగరాజ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్,ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్ ఆధ్వర్యంలో పాలకుర్తి, రామగుండం ఆటో యూనియన్ల జెఏసి మండల కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక....

రామగుండం (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు పెద్దపల్లి జిల్లా పర్యటన లో భాగంగా, బసంత్ నగర్లో మొదలు కాగా అనంతరం బసంత్ నగర్ ఆటో స్టాండ్ వద్ద పాలకుర్తి, అంతర్గాం, రామగుండం మండలాల ఆటో యూనియన్ల సమావేశం ఏర్పాటు చేయగా, ముఖ్యఅతిథిగా హాజరైన ఆటో యూనియన్ల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు ఆటోలు ఎక్కడమే మానేశారని, తద్వారా ఆటోలకు గిరాకి పడిపోయి ఇప్పటివరకు 60 మంది ఆటో డ్రైవర్లు చనిపోయారని, వారికి వెంటనే 25 లక్షలు నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని, అట్లాగే ఆటో భీమా, 1000 కోట్ల బడ్జెట్ తో ఆటో కార్పొరేషన్ న్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్,రాష్ట్ర నాయకులు నీలారపు రవి, పెద్దపెల్లి జిల్లా ఇన్చార్జి కాసిపేట రాజయ్య, జిల్లా కన్వీనర్ రేణిగుంట సురేష్, షేకు అబ్దుల్ జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.కాగా పాలకుర్తి, రామగుండం కార్పొరేషన్ ఏరియా మండల కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పాలకుర్తి మండల అధ్యక్షులు బర్గెల కమలాకర్, వైస్ ప్రెసిడెంట్ ఎండి జహంగీర్, కార్యదర్శి నెరవేట్ల లింగయ్య, కోశాధికారి మహేశ్వరం భాస్కర్, అధికార ప్రతినిధి పుప్పాల సత్యం, కార్యవర్గ సభ్యులు 9 మందిని ఎన్నుకున్నారు. అట్లాగే రామగుండం కార్పొరేషన్ ఏరియా కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు అంబాల శంకర్, ఉపాధ్యక్షులు కడప తరుణ్, ప్రధాన కార్యదర్శి శనిగరం రమేష్, కార్యదర్శి జాకీర్ బాబర్, కోశాధికారి ఉడ్నాల శంకర్, కార్యవర్గ సభ్యులు ఏడుగురు ఎన్నుకోవడం జరిగింది.

కాక వెంకటస్వామి కి నివాళులు అర్పించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...

రామగుండం (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి, పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ. జయంతిని పురస్కరించుకొని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో.... స్థానిక జిఎం కాలనీ మూలమలుపు వద్ద గల కాకా విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో చౌరస్తాలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, భోజనాలను వడ్డించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి కృషి ఎంతో ఉందని అన్నారు.తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో వెంకటస్వామి ప్రత్యక్షంగా, పరోక్షంగా కీలక పాత్ర పోషించారని చెప్పారు. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వాన్ని ఒప్పించడంలో తనదైన శైలిలో కృషి జరిపారని చెప్పారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ని సైతం ఎదిరించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆరాటపడిన వ్యక్తి వెంకటస్వామి అని కొనియాడారు. పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం వెంకటస్వామి చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. అందుకే ఆయన రాజకీయ వారసులుగా అటు వివేక్ వెంకటస్వామి, వినోద్ లను ఎమ్మెల్యేలుగా, మరోవైపు మనువడు వంశీకృష్ణ ని ఎంపీగా ప్రజలు గెలిపించారని తెలిపారు. వారి గెలుపే వెంకటస్వామి కి మనమిచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివర్ణించారు. బడుగు, బలహీన వర్గాలను బాగు చేయాలన్న వెంకటస్వామి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు వెంటనే తగ్గించాలి

అక్టోబర్ 15 నుండి 20 వరకు సిపిఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి. జబ్బార్. పిలుపు

అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను, నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని, జమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యాన్ని కాలరాసే నిరంకుశ విధానాలని మానుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచారోద్యమంలో భాగంగా అక్టోబర్ 15 నుండి 20 వరకు జిల్లాలో ప్రచార ఉద్యమం నిర్వహించాలని సిపిఎం గా పిలుపునిచ్చారు విలేకరుల సమావేశం అమరచింత లోని జి ఎస్ భవనం లో శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మరియు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిఎస్ గోపి జిల్లా నాయకులు బి వెంకటేష్. ఆర్ ఎస్ రమేష్. ఎస్ అజయ్ లు మాట్లాడుతూ దేశంలో ప్రజలు పెరిగిన ధరలతో విలవిలలాడుతుంటే, ప్రధానమంత్రి మోడీ పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు, విద్వేష ప్రసంగాలతో బిజీగా గడుపుతున్నారని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గిపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ రిటైల్ ధరలు తగ్గించడం లేదని, ఆయిల్ కంపెనీలు కోట్ల రూపాయల లాభాలు దండుకునేలాగా కేంద్ర ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. డీజిల్, పెట్రోల్ ధరల వలన కూరగాయలు, ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పండుగ రోజుల్లో కూడా ప్రజలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై బిజెపి భారాలు వేయడం దారుణమని విమర్శించారు. ప్రజా వ్యతిరేక బిజెపి విధానాలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిదని, నిరుద్యోగం, పేదరికం తీవ్రంగా పెరిగిపోతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకి కట్టబెట్టే విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇది అత్యంత దుర్మార్గమని విమర్శించారు. జమిలి ఎన్నికల పేరుతో ప్రజల ప్రజాస్వామిక హక్కులను, రాష్ట్రాల హక్కులను హరించి, నిరంకుశ విధానాలని దేశంపై రుద్దాలని, ప్రజాస్వామ్యాన్ని, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీయాలని బిజెపి ప్రయత్నిస్తున్నదని, దీన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్ని శాఖలు ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించాలని, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రచార ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈనెల 6.న వనపర్తి లోని కల్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకురాలాలు లక్ష్మి దేవమ్మ సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందని దీనికి ముఖ్య వ్యక్తులుగాసిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం. మాజీ కేంద్రకమిటీ సభ్యులు మాజీ ఎంపీ మధు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ టీ సాగర్ లు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. మరియు నవంబర్ 9 10 తేదీలలో సిపిఎం జిల్లా మూడవ మహాసభలు వీపనగండ్ల మండలంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మహాసభ మొదటి రోజు భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని. వారు వివరించారు. కావున జిల్లా మాసంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ,

పటాన్చెరు నియోజకవర్గం (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : రామచంద్రపురం డివిజన్ మయూరి నగర్ కాలనీ లో ఉన్న రామచంద్రపురం మండల్ తహసీల్దార్ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రామచంద్రాపురం మండల కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్ లను పంపిణి కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చెక్ లను పంపిణి చెయ్యడం జరిగింది.రామచంద్రపురం లో సుమారు 11 మందికి కల్యాణలక్ష్మి,4 షాదీ ముబారక్ చెక్ లను పంపిణి చెయ్యడం జరిగింది.వారితో తహసీల్దార్,స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, తెల్లాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్ శంషాబాద్ రాజు,తెల్లాపురం మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

కలెక్టరేట్ ముట్టడికి దళితులందరూ కదలిరావాలి

బండారు సురేందర్ మాదిగ

హసన్ పర్తి మండలం (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండల కేంద్రంలో ఎం.ఎస్.పి, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాజారపు బిక్షపతి మాదిగ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బండారు సురేంద్ర మాదిగ ఎం. ఎస్.పి హనుమకొండ జిల్లా అధ్యక్షులు పాల్గొని ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్మానం తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక అర్గనైజ్ తెచ్చి ఉద్యోగ నియామకాలు చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో మొట్టమొదటి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటానని డీఎస్సీ నియామకాలను ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే నియామకాల నమోదు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ నెల 9వ తారీఖున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బండారు సురేందర్ మాదిగ,పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి సీనియర్ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నందిపాక అరవింద్ మాదిగ,మట్టెడ మహేందర్, మట్టెడ ప్రేమ్ రాజ్, మట్టెడ కోరనేల్,పాల్గొన్నారు

చేవెళ్ళ మండలం కేంద్రంలో

-పండుగల సాయన్న విగ్రహావిష్కరణ వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి పాల్గొన్న

-చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల వీరుడు సూర్యుడు పండగ సాయన్న ఆనాడు గ్రామంలో పెత్తందారులు స్వైర విహారం చేసేవారు దొరల ఆధిపత్యానికి అడ్డు లేకుండా ఉండేది భూస్వాముల దగ్గర వంగి వంగి నడవాల్సి వచ్చేది ఎదురు తిరిగి మాట్లాడే వారు కారు అన్నారు. ఈ పరిస్థితిలను చూసి పండగ సాయన్న ఉద్యమాలు చేశారన్నారు. ధనవంతులను భూస్వామిని కొట్టి పేదలకు పెట్టమన్న ఒక సూత్రాన్ని ద్వారానే అధిపతి శక్తులపై యుద్ధం చేయటం పండగ సైన్ అభిమతం ఉన్నది యుద్ధం చేసే క్రమంలో ప్రజలను చైతన్య పరచాలి. పెద్ద నీతి అవగతం చేసుకొని సాయన్న ప్రజాక్షేత్రంలో ఆయుధం పట్టుకున్నాడు అన్నారు. సాయన్న పరిణతికి చెందిన బహుజన వీరుడు జ్ఞానపదుడు.చెలాయిస్తున్నాయో గుర్తించి ఎదుర్కొనడానికి సిద్ధమయ్యాడు అన్నారు ఈ కార్యక్రమంలో చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల పరిధిలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.....

గడ్డంవెంకటస్వామి (కాకా) జయంతి

నివాళులుర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హసన్ పర్తి మండలం (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : అణగారిన వర్గాల ప్రతినిధి. అట్టడుగు పేదల పెన్నిధి. జాతీయ స్థాయి పదవులకు వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ స్వర్గీయ గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా నేడు హైదరాబాద్ ట్యాంక్ బండ్ నందు గల ఆయన విగ్రహానికి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు వారి కుమారులు గడ్డం వినోద్ , వివేక్ తో కలిసి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ శ్రమ శక్తిని గౌరవించడం ప్రతి పౌరుడి ధర్మం అయినప్పుడు శ్రామిక లోకం చిందించే చెమట చుక్కలను గుర్తించడం ప్రభుత్వాల కనీస ధర్మం. అందుకే శ్రామికుల స్వేదం ఆ దేశం, ఆ ప్రభుత్వాల ఆర్థిక పురోగతికి ఇంధనం లాంటిదని మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) తన అనుభవంలో ఇలా అనేక అంశాలు చెబుతుండేవారు. మంచి పనులతోనే మానవ జన్మకు సార్థకత ఉంటుందంటారు అదే రాజకీయ నేతలు అందున మంచి హోదాలో ఉన్నవారు తమ క్షేత్ర ప్రజలకు ఏదో ఒకటి చేయాలని తపనపడేవారున్నా వాటిని సాధించేవాళ్లు చాలా తక్కువ. కానీ,70 ఏండ్ల కార్మిక ప్రస్థాన ప్రయాణంలో, ఐదు దశాబ్దాల రాజకీయ జీవిత గమనంలో కాకా చెరగని ముద్రనే వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశము హాలు నందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్ , స్తానిక సమస్థ లు సుదీర్ , ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి గార్లతో కలిసి ఆయన చిత్రా పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు, కేంద్ర, రాష్ట్ర, మంత్రిగా ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే, పేద, బడుగు బలహీనర్గాలకు అందరికీ సేవలందించారనీ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సి వెల్ఫేర్ అధికారి మల్లేశం, డిపి ఆర్ ఓ చెన్నమ్మ, ఎస్సి కార్పొరేషన్ బాబు మోజేష్, ఏ ఓ పర్వీన్ కాతూన్, , కలెక్టరేట్ సిబ్బంది జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి ఘనంగా నివాళులు అర్పించిన సందర్భంగా జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి పూలమాలలు సమర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి ఆర్ ఐ డేవిడ్ , డీపీవో సిబ్బందితో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా ప్రజలకు ఆదర్శ పాలన అందించి గడ్డం వెంకటస్వామి చెరగని ముద్ర వేశారని అన్నారు. ఆయన సంకల్పం, పట్టుదల, ప్రజల పట్ల ఆయనకున్న అనురాగం అందరికీ ఆదర్శప్రాయమని, నేటి తరాలకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ డేవిడ్ బి సెక్షన్ సూపరింటెండెంట్ మోహనప్ప , ఎస్సై లు, ఆర్ఎస్ఐ లు, డీపీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు జూనియర్ కళాశాలలో
ఘనంగా బతుకమ్మ సంబరాలు

అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** వనపర్తి జిల్లా ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఎన్ఎస్ఎస్ -2 ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. విద్యార్థినీలు తీరొక్క పూలతోతో బతుకమ్మలను తయారుచేసి కాలేజీకి తీసుకొచ్చారు. వాటిని కళాశాల ముందు ఉంచి చుట్టూ బొడ్డెమ్మలు ఆడుతూ పాడుతూ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా తయారు చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం. తెలంగాణ సంస్కృతి బతుకమ్మ ఆటపాటలను ప్రభుత్వం ఆదరించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం. ఈ కార్యక్రమంలో లెక్చరర్ టీజే. విశ్వేశ్వర్ ఎన్ఎస్ఎస్ -2 ప్రోగ్రాం ఆఫీసర్ కురుమూర్తి లెక్చరర్స్ జమ్మన్న రాఘవేంద్ర శ్రీను వీణ లలితమ్మ చైతన్యరాణి రామన్ గౌడు సంతోష్ అనిత విమల బుచ్చయ్య పాల్గొన్నారు.

అక్రమ రేషన్ తరలిస్తున్న ఆటో పట్టివేత.

పొన్నూరు **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** గుంటూరు జిల్లా పొన్నూరు మండలం బ్రాహ్మణకోడూరు అడ్డరోడ్డు శనివారం తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ఆటోను పొన్నూరు రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు రూరల్ పోలీసులు మీడియాకు తెలిపారు.

సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీకి, 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఐటీసీ సంస్థ

ఎటపాక **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఇటీవల యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని ఇండియాకు బంగారు పతకం తీసుకురావడం జరిగింది. కాగా అక్టోబర్ 4 నుంచి 13 వరకు సౌత్ ఆఫ్రికాలో ని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మోడెం వంశీ ఎంపిక అవడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను ఖర్చులకు కాను1,60,000 రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఇండియాకు చెల్లించవలసి ఉంది.రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి చొరవతో పట్నం అనుష రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.కాగా ఈరోజు ఐటీసీ సంస్థ తరపున ఐటిసి హెడ్ చంగల్ రావు 50వేల రూపాయలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు ఐటీసీ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ చంగల్ రావు టి ఎన్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్, కనక మేడల హరిప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, (జీవన్ హాస్పిటల్), కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు పాల్గొన్నారు..

నందిగామ జనసేన పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

ఎటపాక **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :**ఎటపాక మండలం నందిగామ గ్రామంలో జనసేన పార్టీ కార్యదర్శి కార్తీక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు.అనంతరం గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు.గ్రామ కమిటీ అధ్యక్షునిగా బొక్కా వెంకన్న బాబు,ఉపాధ్యక్షులుగా గంపల రంజిత్, ప్రధాన కార్యదర్శిగా మోదుగు కొండయ్య, కార్యదర్శిగా నిఖిల్, గడ్డం నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా బుయ్యన కిరణ్, మోదుగు సురేష్ లతో కమిటి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలో చేరికలు ఉంటాయని తెలియజేశారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీలకు గ్రామ కమిటీలు పూర్తి చేయడం జరుగుతుందని మండలంలో జనసేన పార్టీ పూర్తిస్థాయిలో బలోపేతం చేయడమె లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు బండారి శివాజీ, ఉపాధ్యక్షులు మందా సుబ్రహ్మణ్యం,కార్యదర్శి చల్లకోటి రంజిత్, కార్యదర్శి కార్తీక్, కుంజం సత్యనారాయణమ్మ ,కొట్టే ప్రశాంత్, కొట్టే కృష్ణ, చల్లకోటి ప్రమోష్, సాయి, ప్రశాంత్, సురేష్, కృష్ణార్జునరావు, రాజేష్,రంజిత్,కొండయ్య, వెంకన్న బాబు,కొత్తపల్లి జయరాజు, కొట్ల మధు, ఇసంపల్లి సాయికుమార్, మోదుగు సురేష్, ములకలపల్లి నాగేశ్వరరావు, కొండయ్య,మోదుగు తిరుపతయ్య,గంగయ్య, విజయ భాస్కర్ రావు, శ్రీను, చిన్న రాంబాబు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు,ఖాదర్ బాబు, ఏడుకొండలు, విక్రమ్,అశోక్, సాయిబాబు,రాంబాబు, రాజేష్ అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అవతారంలో
భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా జరుగుతున్నాయి. అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని వివిధ మండపాల్లో కొలువుదీరిన అమ్మవారికి భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్నేశ్వర భవాని నగర్ లో దుర్గామాత భక్తులకు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. కాళికామాత సంతోష్ నగర్ రవీంద్ర నగర్ జగన్ వాడలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పది రోజులపాటు జరగనున్నాయి. ప్రతిరోజు వివిధ రూపాలలో భక్తులకు అమ్మవారు దర్శనమిస్తారు.

యువ మేధో శక్తులను పరిశోధనల వైపు మళ్లించాలి:
ప్రొఫెసర్ డాక్టర్ ఏ. గీతా కిరణ్.

పొన్నూరు **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** యువ మేధో శక్తులైన విద్యార్థులందరినీ పరిశోధనల వైపు మళ్లించాలని కర్ణాటక హసన్ ప్రాంతంలోని ఎమ్ఈ ఆర్ఐఐఎస్ఈ ఫౌండేషన్ సీఈవో, మల్నాడ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కార్పొరేట్ అఫైర్స్ డీన్, ప్రొఫెసర్ డాక్టర్ ఏ. గీతా కిరణ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ అకడమిక్స్, అసెస్మెంట్ అండ్ అవార్డ్స్ ఆధ్వర్యంలో మూడో సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం "ఇగ్నైటింగ్ యంగ్ మైండ్స్ ఫర్ రీసెర్చ్" ప్రోగ్రామ్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో ఇంటర్‌డిసిప్లినరీ పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఏ.గీతా కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పరిశోధనలకు రోజు రోజుకు ప్రాధాన్యత మరింత పెరుగుతుందన్నారు. యువతలో ఉన్న సృజనాత్మకత, జిజ్ఞాస, శక్తిని పరిశోధన వైపు మలచడం అనేది దేశాభివృద్ధికి కీలక అంశమన్నారు. ఈ నేపథ్యంలో యువ మేధో శక్తులను రగిలించి, వారి ఆలోచనలను పరిశోధన రంగంలోకి నడిపించడం ఎంతో ముఖ్యమన్నారు. అదే విధంగా స్వతంత్ర ఆలోచనలను ప్రోత్సహించే విద్యా విధానాన్ని తీసుకురావడం అవసరమన్నారు. ఈరోజుల్లో విద్యార్థులు కళాశాలల్లో పుస్తకాలను మాత్రమే చదవడం కాకుండా సైన్స్, టెక్నాలజీ, ఆర్ట్స్ తదితర రంగాల్లో పరిశోధనపై దృష్టిపెట్టడం అవసరమన్నారు. ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్, ఇన్నోవేషన్ హబ్‌లు, ల్యాబ్ ఫెసిలిటీలను పెంపొందించడం ద్వారా విద్యార్థులు పరిశోధనకు దారితీసే ఆసక్తిని పెంచుకోవచ్చు. అదే విధంగా పరిశోధన రంగంలో విజయవంతమైన వ్యక్తులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు విద్యార్థులకు తమ అనుభవాలను పంచుకునే కార్యక్రమాలను నిర్వహించడం కూడా ఎంతో ప్రేరణను కలిగిస్తుందన్నారు. వారి విజయాలు, కృషి, సవాళ్ల గురించి వినడం ద్వారా యువత పరిశోధనలో ముందుకు రావడానికి స్ఫూర్తి పొందుతారని తెలియజేసారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సాంకేతిక శిబిరాలు, వర్క్‌షాప్‌లు, సైన్స్ ఫెయిర్లు యువతలో ఆవిష్కరణలపై ఆసక్తిని పెంచుతాయన్నారు. సైన్స్ మరియు టెక్నాలజీకి సంబంధించిన ప్రాజెక్ట్‌లు యువతలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు అనువుగా ఉంటాయన్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులకు తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చే అవకాశం ఇస్తాయన్నారు. పరిశోధనకు కావలసిన ఆర్థిక వనరులు, వేతనాలు అందించడం ద్వారా యువతను పరిశోధన వైపు ప్రోత్సహించవచ్చుననన్నారు. పరిశోధన వలన సమాజానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడం కూడా చాల కీలకమన్నారు. సైన్స్, ఇంజనీరింగ్, వైద్య రంగం, ఆర్థిక రంగం తదితర రంగాలలో పరిశోధన ఎంత ముఖ్యమైందో తెలియజేసి, యువతను ఆ దిశగా ముందుకు నడిపించాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి
దుర్గాదేవి విగ్రహం బహుకరణ

రేపల్లె **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** నగరం వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి వెలమవారిపాలెం డాక్టర్ క్రాప.రాహుల్ కుమార్.. గ్రామస్తులైన చిలకాని.బుజ్జిబాబు,నెమలా.వాసుబాబుల ద్వారా దుర్గాదేవి విగ్రహాన్ని సమర్పించడం జరిగిందిలి.. ఈరోజు గ్రామస్తులు ద్వారా 14 అంగుళాలు,12కేజీలు బరువైన దుర్గాదేవి విగ్రహం సమర్పించినా సంధర్భంగా డాక్టర్ క్రాప.రాహుల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ బాగుండాలని జరిగే దైవ కార్యక్రమాల్లో ప్రధానంగా నగరం మండల కేంద్రంలో చారిత్రాతకమైన వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి మా గ్రామస్తులు ద్వారా దుర్గాదేవి విగ్రహాన్ని సమర్పించే అవకాశం నాకు దక్కడం చాలా ఆనందదాయకమని, గ్రామస్తులు,పెద్దలు ద్వారా నగరంమండలం పరిధిలో జరిగే దైవ కార్యక్రమాల్లో నా వంతు సహాయం ఎప్పుడూ చేయటానికి ముందుటాన్నని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు,మరియు వెలమవారిపాలెం గ్రామస్తులు పలువురు పెద్దలు పాల్గొన్నారు...

కార్పొరేషన్ చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అనగాని

రేపల్లె **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్ ల బాధ్యతలు చేపట్టిన వారికి రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు శనివారం ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ చైర్మన్ వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఏపీఐఐసీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మంతెన రామరాజు గారిని, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నూకసాని బాలాజీ గారిని, రాష్ట్ర మారిటైం బోర్డు నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్య గారిని, శాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రవి నాయుడు గారిని వారి కార్యాలయల్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్ వీరితోపాటు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆయుధ పూజ
ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,**(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** నవరాత్రుల సమయంలో ఆయుధ పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కాగా ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆయుధ పూజ అనేది నవరాత్రి పండుగలో ముఖ్యమైన ఆచారం. ఇది దసరా (విజయదశమి) రోజున నిర్వహించబడుతుంది. దీన్ని "ఆయుధ పూజ" అని పిలుస్తారు. ఈ పూజ ఉత్సవంలో భక్తులు తమ ఆయుధాలు, యంత్రాలు, వాహనాలు, పని సాధనాలను పవిత్రంగా పూజ చేస్తారని చెప్పుకొచ్చారు. విజయదశమి సమయంలో శ్రీ రామచంద్రుడు రావణుని ఓడించి, ధర్మాన్ని స్థాపించాడు. అందువల్ల ఈ రోజు ఆయుధాలను పూజించి, తమ విజయాలను సాకారం చేసుకోవడం అనే శాస్త్రం కలిగినదన్నారు. సాంకేతికతతో పాటు పూజా విధానాలు, పౌరాణిక ప్రాముఖ్యతలు, ఇతర ఆచారాలను పాటించడం ద్వారా, భక్తులు తమ జీవితాలలో శక్తి, ధైర్యం, మరియు విజయాన్ని పొందుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ అధికారి మరియు సిబ్బంది స్థానిక నేతలు పాల్గొన్నారు.

నిజాంపట్నం పంచాయతీ
కార్యదర్శి గా యం శ్రీనివాసరావు

రేపల్లె **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** మండల కేంద్రమైన నిజాంపట్నం పంచాయితీ 1 నూతనకార్యదర్శిగా ఎం. శ్రీనివాసరావు శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు .గత కొన్ని సంవత్సరాల నుండి నిజాంపట్నం పంచాయితీ ఇన్చార్జి కార్యదర్శిల పాలనలో కొనసాగింది అయితే ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా కర్లపాలెం పంచాయితీ కార్యదర్శిగా పనిచేసిన శ్రీనివాసరావు బదిలీపై నిజాంపట్నం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ పంచాయితీ అయిన నిజాంపట్నం పంచాయితీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రమాదవశాత్తు లిఫ్టు కాలువలో పడి వ్యక్తి మృతి

అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** స్నానానికని వెళ్లి లిఫ్టు కాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం వనపర్తి జిల్లా అమరచింత మునిసిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సురేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన ఎరుకలి బాలస్వామి శనివారం ఉదయం లిఫ్ట్ కాలువలో స్నానానికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళాడు. బాలస్వామి ఎంతకు తిరిగి రాకపోవడంతో కాలువ దగ్గరికి వెళ్లి చూడగా అందులో పడి మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుని కుమారులు నాగరాజు వెంకటేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రెగ్యులర్ విద్యాశాఖ అధికారిగా ఆర్. శోభ చందు

రేపల్లె **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** నియోజకవర్గంలోని నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారి 1 గా ఆర్. శోభా చంద్ శనివారం ఉద్యోగ బాధ్యత చేపట్టారు. గత ఏడు సంవత్సరాల నుండి నిజాంపట్నం మండలంలో రెగ్యులర్ ఎంఈఓ లేక ఇన్చార్జిల పాలనలో కొనసాగింది ప్రస్తుత శోభ చంద్ పొన్నూరు నుండి బదిలీపై నిజాంపట్నం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండల విద్యాశాఖను ప్రగతి పథంలో నడిపించేందుకు ఉపాధ్యాయులు, అధికారుల సహకారంతో తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులతో చెకింగ్ కి లెసన్ ప్లానింగ్ లను తయారు చేయించి విద్యాభివృద్ధికి శక్తివంతం లేకుండా కృషి చేస్తా అన్నారు ఈ సందర్భంగా బదిలీపై వచ్చిన ఎంఈఓ శోభ చంద్ కు మండల విద్యాశాఖ అధికారి 2 శేష గోపాలం మరియు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

అంత మా ఇష్టం మేమే పోలీసులు అంత మా కంట్రోల్ లోనే ఉంటుంది.....

-షాపింగ్ మాల్ సెక్యూరిటీ గార్డ్స్ వ్యవహారం...

-మా యజమాన్యం చెప్పినట్లుగా మేము చేస్తున్నాం సెక్యూరిటీ గార్డ్స్...

నిజామాబాద్ జిల్లా **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** నిజామాబాద్ నగరం లొ నూతనంగా నిర్మించిన సి ఏం ఆర్ షాపింగ్ మాల్ లో వద్ద ట్రాఫిక్ కు ఇబంది కలుగుతుంది ఆ వైపు వెళ్లే ట్రాఫిక్ ఇబ్బందులకు గురవుతున్నారు కానీ అక్కడున్న ట్రాఫిక్ పోలీసులు లేక, అక్కడ ఉన్న సీఎంఆర్ షాపింగ్ మాల్ సెక్యూరిటీ సిబ్బంది రోడ్లపై ఆటోలు ట్రాఫిక్ జామధ్య రోడ్లో నిలబడి సీఎంఆర్ సెక్యూరిటీ వాహనదారులను ఇబ్బంది పెట్టడం జరుగుతుంది, ఇలాంటి షాపింగ్ మాల్లకు అనుమతులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు మరియు ట్రాఫిక్ పోలీసులు ఎందుకు ఇలా ఇచ్చారు అని నిజాంబాద్ జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు చేయవలసిన డ్యూటీని షాపింగ్ మాల్ సిబ్బంది సెక్యూరిటీ గార్డ్స్ అటువైపు వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తున్నారని ఆరోపిస్తున్నారు, ఒక ఇల్లు కట్టుకోవడానికి సరైన నియమ నిబంధనలు ఉంటే అనుమతులు ఇస్తారు కానీ ఇక్కడ ఈ షాపింగ్ మాల్కో ఎలాంటి అనుమతులు ఇచ్చారు పలు అనుమానాలకు దారి తీస్తుంది, కొంతమంది దౌర్జన్యంగా అటువైపు వెళ్లే ఆటో వాళ్లకు మరియు ఇతరులకు ఇబ్బంది కలిగించేలా వారి ఇష్ట రాజ్యాంగ చట్టాన్ని వారి చేతిలోకి తీసుకొని నగర ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వెలివేస్తున్నాయి, సెక్యూరిటీ వారు వారి షాపు వద్ద నుండి డ్యూటీ చేయకుండా ట్రాఫిక్ పోలీసులు మాదిరిగా వారి ఇష్ట రాజ్యాంగ ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇకనైనా సంబంధించిన అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు నిజామాబాద్ జిల్లా ప్రజలు.

నందిగామ ప్రీమియర్ లీగ్

-ఎన్.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

-ఒత్తిడిని జయించడానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయి

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యో

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,**(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :** క్రికెట్ క్రీడాకారులకు, అభిమానులకు దసరా శుభాకాంక్షలతో నందిగామ - జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి నందిగామ ప్రీమియర్ లీగ్ ఎన్.పి.ఎల్. క్రికెట్ టోర్నమెంట్ శనివారం నాడు ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి గుడివెనుక చందాపురం రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒత్తిడిని జయించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని స్పష్టం చేసారు. టోర్నమెంట్ కు మొదటి బహుమతి రూ.25,116/-లు అందిస్తున్న అనుమోలు కిషోర్ రెండవ బహుమతి రూ. 16,116/-లు అందిస్తున్నయలమంచిలి సుధీర్ బాబు (వైయస్ బాబు), మూడవ బహుమతి రూ. 12,116/-లు అందిస్తున్న మండవ కృష్ణకుమారి శ్రీనివాసరావు నాల్గవ బహుమతి రూ. 9,116/-లు అందిస్తున్నశ్రీ వైష్ణవి కమ్యూనికేషన్స్ కు ప్రత్యేకంగా తంగిరాల సౌమ్య ధన్యవాదాలు తెలిపారు. కాగా, కమిటీకి ట్రోఫీ మరియు డ్రస్ లను డాక్టర్ మహీంద్ర స్వర మరియు కె.ఎం.ఆర్ హాస్పటల్ వారు టోర్నమెంట్ కు బాల్స్ అందించిన బాలాజీ ఫంక్షన్ హాల్ నల్లాని ఆదినారాణ, యేరువ రామ్మోహన్ రెడ్డి అభినందలు ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ పార్టీ మరియు కూటమి నేతలు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది జూన్ నాటికి కొత్త టెర్మినల్ అందుబాటులోకి తీసుకువస్తాము : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

-విమానాశ్రయంలో ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశం

-క్యాబ్ సర్వీస్, బస్సు సర్వీస్ పెంచాలని సూచన

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :విజయవాడ ఎయిర్ పోర్ట్ లో కొత్త టెర్మినల్ నిర్మాణానికి సంబంధించి 2025 జనవరి నాటికి కాంక్రీట్ పనులు పూర్తి అవుతాయి. అనంతరం ఇతర పనులు పూర్తి చేసి జూన్ నాటికి నూతన టెర్మినల్ భవనాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమనాశ్రయంలో శనివారం ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఏసీ చైర్మన్ ఎంపి వల్లభనేని బాలశౌరి తో కలిసి ఏఏసీ వైస్ చైర్మన్ ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రయాణీకుల అవసరాల దృష్టిలో పెట్టుకుని కల్పించాల్సిన సదుపాయాలతో పాటు ముఖ్యంగా కొత్త టెర్మినల్ నిర్మాణం పనులు మరింత వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.పనుల్లో మరింత పురోగతి సాధించేలా ప్రతి వారం రివ్యూ మీటింగ్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమీక్ష సమావేశం అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియా తో మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన విమాన సర్వీసులన్నీ ఫుల్ ఆక్యుఫెన్సీతో నడుస్తున్నాయని తెలిపారు. అలాగే దేశంలోని పుణ్యక్షేత్రాలు , వాణిజ్య నగరాలకు కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటి కమిటీకి లెటర్ రాయటం

జరిగిందన్నారు. పోలీస్ శాఖ , రెవెన్యూ శాఖ సంయుక్తంగా కొత్త టెర్మినల్ లో వున్న సమస్యలపై సమీక్ష జరిపి పరిష్కరిస్తారని చెప్పారు. అలాగే విమానాశ్రయంలో ప్రయాణీకుల సౌకర్యార్థం క్యాబ్ సర్వీసు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. క్యాబ్ సర్వీస్ లేక దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని, కొత్త టెర్మినల్ అందుబాటులోకి వచ్చే నాటికి ఎయిర్ పోర్ట్ నుంచి ప్రయాణీకులకి క్యాబ్ సర్వీసు అందుబాటులో తీసుకురావాలని ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డికి సూచించారు. అలాగే ప్రజల సౌకర్యం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి ఆర్టీసీ బస్సు సర్వీసు నడిపే విధంగా కృషి చేయాలన్నారు. అమరావతి రాజధానిలో వున్న ఏకైక విమానాశ్రయ అభివృద్ధి పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. కేంద్ర పౌరవిమానాయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇక్కడ నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు విమాన సర్వీసులు పెరగటంతో పాటు కనెక్టవిటీ పెరిగిందన్నారు. జూన్ తర్వాత అందుబాటులోకి వచ్చే కొత్త టెర్మినల్ ప్రయాణీకుల అవసరాల తీర్చటమే కాకుండా..విదేశాల నుంచి రాబోయే అతిథులు మెచ్చే విధంగా వుండబోతున్నట్లు చెప్పారు. రాబోయే ఐదేళ్లలో విజయవాడ విమానాశ్రయాన్ని దేశం లోనే మొదటి పది విమానాశ్రయాల్లో ఒక్కటిగా తీర్చి దిద్దటమే లక్ష్యం గా ముందుకు సాగుతున్నట్లు ఎంపీ కేశినేని శివ నాథ్ తెలిపారు.అంతకుముందు ఏఏసీ చైర్మన్, ఎంపి బాలశౌరి మాట్లాడుతూ కొత్త టెర్మినల్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు ఆదేశాలివ్వటం జరిగిందన్నారు. అలాగే పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే విషయం కూడా చర్చించినట్లు తెలిపారు. విమానాశ్రయంలో తాగునీటి సమస్య వుంది..ఆ సమస్యను తీర్చేందుకు కృష్ణ, గోదావరి నీళ్లు తెచ్చే అంశం కూడా చర్చించినట్లు చెప్పారు. ఇక్కడ నుంచి దుబాయ్ కి ఎమిరెట్స్ విమాన సర్వీసులు ప్రారంభించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కోరటం జరిగిందన్నారు. 2029 నాటికి విజయవాడ ఎయిర్ పోర్ట్ నుంచి న్యూయార్క్ కి డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసు ప్రారంభించాలనే ఆశయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ జిల్లా కలెక్టర్ బాలాజీ, కృష్ణ జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ , కమిటీ సభ్యులు బాలగంగాధర్, పొట్లూరి బసవరాజు, ముప్పా గోపాల కృష్ణ, షేక్ మొహీద్దీన్, జోగులాంబ, పుట్టుగుంట వెంకట సతీష్ లతోపాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గజలక్ష్మి దేవి అలంకారంలో వాసవి మాత

నందలూరు, (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో మూడవరోజు శనివారం గజలక్ష్మి దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గ్రామ పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆలయ అర్చకులు చెరుకు ముడి మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, చండీ పారాయణం నిర్వహించారు. సాయంత్రం మహిళలు సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచికంటి నారాయణ, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూపాలం సునీల్, కుమార్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. శిరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాల్గవ రోజు ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ కృష్ణమూర్తి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

నారాయణమ్మకు నివాళులర్పించిన వైసీపీ నేత అంబటి.

పొన్నూరు (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం మంచాల గ్రామంలో ఇనుకొల్లు అన్నమ్మ శనివారం మృతి చెందారు. వైయస్సార్సీపి పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నమ్మ గృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ ప్రజలకు అందించే ఆరోగ్య సదుపాయాలను పరిశీలించడం కోసం, జిల్లాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించబడడం జరిగింది....

నిజామాబాద్ జిల్లా (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : అందులో భాగంగా, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. అజయ్ కుమార్ ఈ రోజు జి జి హెచ్ ను సందర్శించారు. ముఖ్యంగా సీజనల్ జ్వరాల మీద ప్రత్యేక దృష్టితో ఫీవర్ వార్డు మరియు ఇతర వార్డులను పరిశీలించడం జరిగింది. మరియు రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. దానికి పేషెంట్లు స్పందిస్తూ ఈ ఆస్పత్రిలో తమకు మెరుగైన చికిత్సలను అందిస్తున్నారని అన్ని రకాల వసతులను కల్పిస్తున్నారని చెప్పడం జరిగింది.. .తర్వాత ఏర్పాటుచేసిన సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ , పవర్ పాయింట్ ద్వారా ఆసుపత్రికి అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు ఇతర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమాచారాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ రాజశ్రీ , డి సి హెచ్ శ్రీనివాస్ గారు, సర్వేలియన్స్ అధికారి నాగరాజు పాల్గొనడం జరిగింది...

సైకం వారి వివాహ వేడుకలో పాల్గొన్న దద్దాల

కనిగిరి (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : సైకం రమణారెడ్డి మరియు ఉషారాణి గార్ల కుమార్తె ఇంద్రావతి వివాహ వేడుకలు శనివారం ఒంగోలులో జరిగాయి. కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ ఆ వివాహవేడుకల్లో పాల్గొని పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.ఈ వివాహ కార్యక్రమానికి నాగిరెడ్డిపల్లి సర్పంచ్, స్వర్ణ ఏడుకొండలురెడ్డి,మీసాల నారాయణ, సైకం శివారెడ్డి, పాణ్యం మురళి, సైకం తిరుపతి రెడ్డి, శ్యామల మాల్యాద్రి, మదతల సూర్య నారాయణ రెడ్డి, గిద్దా గురుస్వామి యాదవ్, వాకమళ్ల రాజశేఖర్ తదితరులు హరజరయ్యారు

ఆంగ్ల పుస్తక ఆవిష్కరణ

నందలూరు, (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :లయన్స్ క్లబ్ మరియు వాకర్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లి పంచాయతీ అరవపల్లి నందు విభ ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు చే ఆంగ్ల రచయిత డేల్ కార్నె గీ రాసిన " ది క్విక్ అండ్ ఈజీ వే టు ఎఫెక్టివ్ స్పీకింగ్ "(ప్రసంగ కళ లో నైపుణ్యం సాధించడం ఎలా) అను ఆంగ్ల పుస్తకం శనివారం నాడు ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆఫ్ స్పెషల్ పోలీస్ మన్నెం రామ మోహన్ మాట్లాడుతూ మెరుగ్గా మాట్లాడే సామర్థ్యం ఉన్నప్పుడు మంచి సంబంధాలకు పునాది ఏర్పడి తద్వారా ఉన్నత అవకాశాలను తెచ్చి పెట్టే నైపుణ్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చని, వేదిక నెక్కి ప్రసంగించడానికి భయపడమే తత్వమున్న విద్యార్థి దశ నుంచే పబ్లిక్ స్పీకింగ్ అంటే ఉన్న భయం పోగొట్టటానికి ఈ పుస్తకం చదవటం ద్వారా పిల్లలకు, పెద్దలకు ప్రతి ఒక్కరికి ఇది దోహదపడుతుందని పుస్తక ఆవిష్కరణ సందర్భంగా తెలియజేశారు.విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బచ్చు జయ భాస్కర రావు మాట్లాడుతూ విద్యార్థులు సెమినార్లు, చర్చలలో పాల్గొనేటందుకు వేదికల మీద వారి ఆత్మనూన్యత భావాన్ని మరియు భయాన్ని పోగొట్టి తమ ఆలోచన లను చాలా స్పష్టంగా ప్రభావంతంగా వ్యక్తీకరించేందుకు ఈ పుస్తకం చదవటం ద్వారా చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఇటువంటి పుస్తకం మా స్కూల్ లైబ్రరీ నందు ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కుర్రా మణి యాదవ్, లయన్ కొత్తపల్లి రాజా చారి, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోడపోతుల రాము, గంధం గంగాధర్, గుండు సురేష్ లు పాల్గొనడం జరిగింది.

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ

-పార్టీ కార్యాలయంలో వినతిపత్రాలు స్వీకరణ

-కంచికచర్ల ప్రణీత కాలనీ, ఇందిరా కాలనీల్లో రోడ్లు, డ్రైన్ల సమస్యలు పరిష్కరించాలని వినతులు

-'ప్రజాదర్బార్' కోసం ప్రతిరోజు అందుబాటులో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం ఉదయం కంచికచర్ల పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో ప్రజల నుంచి అనేక వినతులను స్వీకరించారు. కంచికచర్ల పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ను స్వయంగా కలిసి తమ సమస్యలను తెలిపారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన తంగిరాల సౌమ్య వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వివిధ సమస్యలపై... ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేయాలని కంచికచర్ల పట్టణంలోని ప్రణీత కాలనీ, ఇందిరా కాలనీ వాసులు రోడ్లు, డ్రైన్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సౌమ్య హామీ ఇచ్చారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు, నేతలతో ఎమ్మెల్యే వివిధ అంశాలపై చర్చించారు. తంగిరాల సౌమ్యతో ఫొటోలు దిగేందుకు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహాన్ని చూపించారు. కార్యక్రమంలో గ్రామ, మండల పార్టీ నేతలతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

ఆ పార్టీలో పని చేసే వాళ్లకు గుర్తింపు లేదు: కిలారి రోశయ్య

పొన్నూరు (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :వైయస్సార్ పార్టీలో కష్టించి పనిచేసే వారికి గుర్తింపు లేదని అందుకే జనసేన పార్టీలో చేరానని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే, జనసేన నేత కిలారి రోశయ్య అన్నారు. శనివారం పొన్నూరులో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరై మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి శ్రేణుల సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఐదేళ్లు వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ఇప్పుడు జనసేన పార్టీలో చేరి వైసిపి ని విమర్శించడం ఎంతవరకు సమంజసం అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు ఉంటాయని వాటిని పట్టించుకోకూడదు అని సూటిగా మాట్లాడారు. మరో ప్రశ్నగా గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు పదవి కట్టబెట్టేందుకు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుందని ప్రశ్నించగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు పనిచేస్తానని సమాధానం చెప్పారు. కార్యక్రమంలో పొన్నూరు మండల, పట్టణ అధ్యక్షులు నాగిశెట్టి సుబ్బారావు, షేక్ కరిముల్లా తో పాటు జనసేన నాయకుడు, మాజీ జడ్పిటిసి సభ్యుడు కోటా శ్రీనివాసరావు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

సముద్ర తీరంలో అక్రమంగా ఇసుక తవ్వకాలుపై చర్యలు తీసుకోవాలి.

సీఆర్డ్ పరిధిలోనూ ఎదేచ్ఛగా జరుగుతున్న ఇసుక అక్రమతవ్వకాలు.

నరసాపురం, (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : సముద్ర తీర ప్రాంతంలో ఆక్రమంగా ఇసుక తవ్వకాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కెపిపాలెం గ్రామానికి చెందిన మానే జోగేంద్రస్వామి, కొత్తపల్లి బాలాజీలు కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ సరిహద్దు గ్రామం అయిన పిఎం లంక సముద్ర తీరంలో గల తమ ఎకరం భూమిని అనుకుని ఉన్న సముద్రపు ఒడ్డు దిబ్బలను సమీప రైతులు ముగ్గురు తాము ఊరిలో లేని సమయంలో తమ పొలంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపారని ఆరోపించారు. సముద్ర తీరం సిఆర్డ్ పరిధిలో ఎటువంటి తవ్వకాలు నిర్వహించరాదని నిబంధనలు ఉన్నప్పటికీ తమ పొలంలో గల పెన్సింగ్ రాళ్ళను తొలగించి తవ్వకాలు జరిపారని దీనిపై సరిహద్దు రైతులను ప్రశ్నించగా నాఇష్టం నా వెనుక బలం ఉంది ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్నారని వారు ఆందోళన చెందారు. ఈఘటనపై జిల్లా కలెక్టర్ మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేయగా ఆప్రాంత విఆర్వో వచ్చి సమస్యను పరిశీలించారని తమకు న్యాయం జరగలేదన్నారు. తమ పొలంతో పాటు సముద్ర తీరంలోని ఇసుక మేటలను తవ్వుకుపోతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సామాన్య భక్తులకు సంతృప్తికరంగా అమ్మవారి దర్శనం

-ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిరంతర పర్యవేక్షణ.

-అన్ని సెక్టార్ల వద్ద సమన్వయంతో పనిచేస్తున్న అధికారులు.

-ఏదైనా సమస్యను గుర్తిస్తే తక్షణమే దిద్దుబాటు.

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో వైభవంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయని.. సామాన్య భక్తులకు సంతృప్తికరంగా అమ్మవారి దర్శన భాగ్యం లభించేలా చేసిన ఏర్పాట్లు మంచి ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. జిల్లా కలెక్టర్ సృజన శనివారం క్యూలైన్లను పరిశీలించారు. భక్తులకు తాగునీరు, పాలు తదితరాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు సూచనలు ఇచ్చారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సరిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి డ్యూటీ పాయింట్ వద్ద అధికార బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఇదేవిధంగా నిబద్ధత క్రమశిక్షణతో పనిచేస్తూ భక్తులకు సేవలు అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ జి.సృజన శ్రీ అన్నపూర్ణాదేవి అలంకృత అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

ఈఎస్ఐ కాంటాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వినతి

నిజామాబాద్ జిల్లా (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్ మరియు సెక్యూరిటీ గార్డ్ ల ఆర్మీలో పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని కల్పించి వినతి పత్రం ఇప్పించడం జరిగింది. హాస్పటల్లో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ సెక్యూరిటీ గార్డ్ ఆఫీస్ సిబ్బంది కి ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్ ఉండడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కాంట్రాక్టర్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు, జిల్లా కలెక్టర్ గారి తో మాట్లాడి వేతనాలు అందే విధంగా చూస్తానని మహేష్ కుమార్ గౌడ్ కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ హాస్పిటల్ కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు యాదమ్మ కార్యదర్శి శ్రావణ్ నాయకులు సావిత్రి, ముంతాజ్, గండెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగ విగ్రహ ప్రతిష్ట

నందలూరు, (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :మండల కేంద్రంలోని కన్యక చెరువు అలుగు సమీపంలో వెలిసిన శ్రీ ముత్తు మారమ్మ తల్లి ఆలయ ఆవరణలో శనివారం నాగ విగ్రహ ప్రతిష్ట అత్యంత ఘనంగా జరిగింది. కర్ణాటక రాష్ట్రం బళ్లారి కి చెందిన బెస్త దేవిక వీరి కుమార్తె దీప్తి, కుమారుడు కృష్ణ నాగ విగ్రహాలను అందజేశారు. పండితులు నాగరాజ స్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రతిష్ట కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కోడి జయశ్రీ, భక్తులు పాల్గొన్నారు.

శివాపురం గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు, (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : పెనుగంచిప్రోలు మండలం శివాపురం గ్రామంలో గ్రామ నాయకుల సహకారంతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఆయుష్) అనిగండ్లపాడు వారి సౌజన్యంతో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్. రత్న ప్రియదర్శిని 50 మంది వివిధ రకాల రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లగడపాటి మోహనరావు, డాక్టర్. రత్న ప్రియదర్శిని ,కంపౌండర్ శైలజ, కృష్ణవేణి, శ్రీజ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన జనసేన నేత కిలారి.

పొన్నూరు (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణ శివారు జి బి సి రోడ్డు వద్ద శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ,జనసేన నేత కిలారి వెంకట రోశయ్య ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో కలిసి మెలిసి జీవించాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కిలారి రోశయ్యకు శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులతో పాటు మాజీ జెడ్పిటిసి సభ్యుడు కోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హెలిమెంట్ మనిషి ప్రాణానికి రక్షణ కౌవశం

హనుమంతునిపాడు ఎస్సై కే. మాధవరావు

కనిగిరి (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :ద్విచక్ర వాహన దారులకు హెలిమెంట్ ప్రాణానికి ఒక రక్షణ కౌవశంలాంటిదని హనుమంతునిపాడు ఎస్సై కే. మాధవరావు అన్నారు. ద్విచక్రదారులు తప్పని సరిగా హెలిమెంట్ దరించి వాహనాలు నడపాలని సూచించారు. ఆయన శనివారం కనిగిరి – హనుమంతునిపాడు రహదారిలో పలు వాహనాలను చెక్ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సైతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

మూడు ఇసుక తరలిస్తున్న లారీలు సీజ్.

మొగల్తూరు.(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : కెవిపాలెంలో అనధికారికంగా తరలిస్తున్న మూడు ఇసుక లారీలను సీజ్ చేసినట్టు మొగల్తూరు ఎస్ఐ జి.వాసు శనివారం తెలిపారు. కెవిపాలెం బీచ్ రోడ్డులో ఇసుక అక్రమ రవాణాపై వచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేయగా ఇసుక తరలింపుకు ఉపయోగించే మూడు లారీలు. ఒక ఎక్స్కవేటర్ ను సీజ్ చేసి నట్టు ఎస్ఐ తెలిపారు.

మానవతా దృక్పథంతో వికలాంగుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

కుత్బుల్లాపూర్ (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం రాజీవ్ గృహకల్ప లో 34వ బ్లాక్ లో నివాసముండే ఎం. శ్రీకాంత్ అనే వికలాంగుడి యొక్క కుటుంబం చాలా కష్టంలో ఉందని తెలుసుకొని ఒక మానవతా దృక్పథంతో సోషల్ మీడియాలో చూసి ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన "బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్", ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రవిసింగ్ మాట్లాడుతూ... కార్మికులకే కాకుండా పేద కుటుంబాలకు వికలాంగులకు చేయూతనిచ్చేందుకు నా వంతు నేను కృషి చేస్తానని అలాగే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి పేద కుటుంబాలను ఆదుకోవాలని నా వంతు నేను కృషి చేశానని, అలాగే ప్రతి ఒక్కరు మీ వంతు మీరు కృషి చేసి సహృదయంతో ఆదుకోవాలని అన్నారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

పోచమ్మ దేవాలయంలో అన్న ప్రసాదం కార్యక్రమం,

పటాన్చెరువు నియోజకవర్గం, (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :రామచంద్రాపురం రాయసముద్రం వద్ద గల పోచమ్మ దేవాలయంలో దుర్గామాత అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, మరియు రాష్ట్ర నాయకులు, టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ మెంబర్ కుమార్ గౌడ్, మరి కొంతమంది పాల్గొనడం జరిగింది, దుర్గామాత కమిటీ సభ్యులు శాలువాలతో మాజీ కార్పొరేటర్ తొండ అంజయ్య నీ ఘనంగా సన్మానించడం జరిగింది,తదుపరి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పలువురికి అన్నసంతర్పణ చేసినారు ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది,

పొన్నూరు ప్రజలు అలర్ట్...

పొన్నూరు (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : అయ్యప్ప ,మాలలు వేసుకుని దొంగలు వస్తున్నారు ...ప్లీజ్ జాగ్రత్తగా ఉండండీ. ఇది మేము చెబుతున్న మాట కాదు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాలలో అయ్యప్ప మాల వేషధారణలో ముఠాలుగా ఏర్పడి చోరీ దొంగలు సంచరిస్తున్నారని మీడియా, పత్రికల ద్వారా మనం రోజూ చూస్తూనే ఉన్నాం.వాళ్ళు సింగిల్ గా ఉన్న వాళ్ళని టార్గెట్ చేసి ఏదో ఒకటి చెబుతూ డబ్బులు వసూలు చేస్తున్నారు. శనివారం గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తాళ్లపాలెం, కట్టెంపూడి, ఆలూరు గ్రామంలో అయ్యప్ప మాల వేసుకుని ఒక ముఠా తిరుగుతూ మేము చారిటబుల్ ట్రస్ట్ నడుపుతున్నాము మాకు డబ్బులు కావాలి అని గ్రామాలలో ఇంటింటికి తిరుగుతున్నారు. పట్టణ, గ్రామ ప్రజలకు విజ్ఞప్తి వీళ్ళ టార్గెట్ ఒంటరిగా ఉన్న మహిళలు, తాళాలు వేసి ఉన్న ఇళ్లు టార్గెట్ చేస్తున్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండండి అనుమానం వస్తే తక్షణమే పోలీస్ వారికి సమాచారం తెలియజేయండి.

తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమ వీరుడు కాకా

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి

రామడుగు (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :స్వతంత్ర సమర యోధుడు తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమ వీరుడు, సింగరేణి బాంధవుడు కార్మిక పక్షపాతి, అణగారిన వర్గాల ప్రతినిధి, పదవులకు వర్ణ తెచ్చిన గొప్ప వ్యక్తి వెంకటస్వామి అని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి కొనియాడారు.శనివారం రోజున హైదరాబాద్ గాంధీ భవన్ లో మాజి పార్లిమెంటరీ సభ్యులు వెంకటస్వామి కి కర్ర సత్యప్రసన్న ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

9 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

రేపల్లె (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :అసంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పు అని పట్టణ సీఐ మల్లికార్జునరావు తెలిపారు శనివారం రేపల్లె పోలీస్ స్టేషన్ సి ఐ కి రాబడిన సమాచారము మేరకు రేపల్లె పట్టణము లోని లక్ష్మి టాకీస్ సెంటర్ లో పేకాట ఆడుచున్న తొమ్మిది మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 8900/- రుపాయలు స్వాదీనపరచుకుని వారిపై కేసు నమోదు చేసి గౌరవ కోర్ట్ లో హాజరు పరచనున్నట్లు పట్టణ సీఐ తెలియపరచినారు.రేపల్లె పోలీసు స్టేషన్ పరిధిలో ఎవరు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించారాదని, నిర్వాహకులు పై చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై నేరుగా తన సెల్ నంబర్ 9440796169 కు సమాచారము ఇవ్వాలని, సమాచారము ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచుతామని తెలియపరచినారు.

43వ.డివిజన్ మడికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం....

రామగుండం (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :శనివారం రామగుండం నియోజకవర్గం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో దుగ్యాల ప్రదీప్ కుమార్, బిజెపి కాంటెస్టెంట్ అభ్యర్థి నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యరాణి సూచనల మేరకు, 43వ. డివిజన్ మడికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జోనల్ కోఆర్డినేటర్ శంకరోల్ల రవి, పెద్దపెల్లి జిల్లా ఓబీసీ ఇంచార్జ్ రంగుల శంకర్ నేత, పెద్దపెల్లి జిల్లా ఓబీసీ కో కన్వీనర్ చింతకుంట విటోబా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షుడు కోడూరు రమేష్ , దాసరి ఉషా, సుమలత, మంద రాజేష్,, అందే రాజ్ కుమార్, భాస్కర్ ,మామిడి వీరేశం, బుంగ మహేష్ ,,చక్రవర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఎల్లో రవి , రంగుల శంకర్ నేత మాట్లాడుతూ, దేశంలో, ప్రపంచంలో మన ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధిని ప్రపంచ దేశాలు. భారతదేశం వైపు చూసే విధంగా అభివృద్ధి పథంలో, కరోనా టైములో ప్రపంచ దేశాలను వ్యాక్సిన్ కనిపెట్టి ప్రజలపై హార్దిక భారం పడకుండా, రూపాయి ఖర్చు లేకుండా ఫ్రీ టీకాను అందించిన వ్యక్తి మన నరేంద్ర మోడీ అంతేకాదు ప్రపంచ దేశాలను, దేశ ప్రజలను కరోనా బారి నుండి కాపాడిన గొప్ప వ్యక్తి మన నరేంద్ర మోడీ ఈరోజు మన దేశంలో గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలో, కార్పొరేషన్ లో ప్రతి పైసా, కేంద్ర ప్రభుత్వ నిధుల నుంచి వచ్చినవే రైతులకు, పేద ప్రజలకు ఉచిత రేషన్ రైస్ ఇంకా ఎన్నో అభివృద్ధి పనులను కు జనాలు ఆకర్షితులై స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారు అని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించిన- డాక్టర్ ఉదయ్ కిరణ్....

రామగుండం (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : అంతర్గాం మండల కేంద్రంలోని టిటిఎస్ అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, డాక్టర్ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదేశానుసారం తెలంగాణ తెలుగు సాంప్రదాయ పద్ధతి అయిన బతుకమ్మ పండుగను ప్రతి ఒక్క ప్రభుత్వ కార్యాలయాలలో బతుకమ్మలను 101పూలతో సాంప్రదాయ బద్ధంగా పేర్చి బతుకమ్మ పండుగ జరపాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగానే మా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బృందం చే ,ఆశ వర్కర్లతో, ఏఎన్ఎంలతో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ,మా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరపున బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని డాక్టర్ ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కిరణ్ , హెల్త్ సూపర్వైజర్ డాక్టర్ సురేష్ బాబు, పుష్పలత, రమాదేవి, తిరుపతి, రమేష్ బాబు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అదృష్టాన్ని కాదు కష్టాన్ని

-నమ్ముకొని ఎదిగిన కోట కుమార్....

-రియల్ ఎస్టేట్ వ్యాపారం నుండి గోల్డ్ డైమెండ్స్ వ్యాపారం వరకు అంచెలంచెలుగా ఎదిగిన కుమార్.....

రామగుండం (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : కష్టపడి పని చేస్తే చాలని, అదే మిమ్మల్ని అందలం ఎక్కిస్తుందని చిన్నప్పటి నుండి సామెతలు, సలహాలు చెప్పేవారు కానీ, అది నిజంగా అది జరుగుతుందో లేదో కానీ కోట కుమార్ విషయంలో అది నిజం అని నిరూపించిన గోదావరిఖని ప్రాంత యువకుడు కోట కుమార్ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్ చైర్మెన్ హార్కార వేణు గోపాల్ అన్నారు. శుక్రవారం రోజున దుబాయ్ లోని లిసింగ్ సెంటర్, శేరిన ప్లాజా, ఇత్ర స్ట్రీట్, దైర క్రోణిక్ లో అక్షర గోల్డ్ డైమండ్స్ ట్రేడింగ్ సెంటర్ ను, కేకే కాపిటల్ ఇన్వెస్ట్మెంట్స్ కార్యాలయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్ చైర్మెన్ హర్కర వేణుగోపాల్ ముఖ్యతిథులుగా హాజరై ప్రారంభించారు.అనంతరం హార్కార వేణు గోపాల్ మాట్లాడుతూ, సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంత వాసి కార్మికుని బిడ్డ పెద మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఎలాంటి అస్తులు, అంతస్తులు, రాజకీయ వారసత్వం లేకున్నా, కష్టపడి చదువుకుని కష్టాన్ని నమ్ముకొని తన తెలివి తేటలతో ముందుగా విద్య రంగంలో అడుగు పెట్టి మరోవైపు చిన్నగా రియల్ ఎస్టేట్ ప్రారంభించి, అష్ట కష్టాలు పడుతూ అవమానాలను ఆకలిని ఏ మాత్రం లెక్క చేయకుండా కేవలం తన కష్టాన్ని నమ్ముకొని తను అనుకున్న ఉన్నత శిఖరాలను ఎదిగిన గొప్ప వ్యక్తిత్వం కల్గిన వ్యక్తి కోట కుమార్ అని పేర్కొన్నారు.సామాన్య కుటుంబంలో పుట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం నుండి అంచెలంచెలుగా ఎదిగి నేడు దేశ విదేశాలలో అక్షర గోల్డ్ డైమండ్స్ వ్యాపారంతో ,ముందుకు సాగుతూ అదే విధంగా కేకే కాపిటల్ ఇన్వెస్ట్మెంట్స్ కంపనీ లను వివిధ దేశాలలో ప్రారంభించడం మామూలు విషయం కాదని,ప్రపంచంలోని వివిధ దేశాలలో అక్షర గోల్డ్ డైమండ్స్ వ్యాపారాన్ని విస్తరిస్తున్న గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత నవ యువకుడు కోట కుమార్ అని వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాని, కోట కుమార్ ని గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత యువకులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకుసాగాలి హర్కర వేణు గోపాల్ యువత కు పిలుపునిచ్చారు.కోట కుమార్ అక్షర గోల్డ్ అండ్ డైమండ్స్ , కేకే కాపిటల్ ఇన్వెస్ట్మెంట్స్ యావత్ ప్రపంచం దేశాలలో విస్తరించే విధంగా వారి వ్యాపారం కొనసాగాలని మంచికి, సక్సెస్ కు మారు పెరు కోట కుమార్ అని కొనియాడారు. కుమార్ కి నిరంతరం మా ఆశీస్సులు ఉంటాయని హార్కార వేణుగోపాల్ పేర్కొన్నారు.

మంత్రి ఉత్తమ్ ను పరమర్శించిన పురుమల్ల శ్రీనివాస్

కరీంనగర్,(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి స్వర్గసతులైన కారణంగా శనివారం రోజున హైదరాబాద్ లోని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వంత నివాసంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ కలిసి పరామర్శించారు.ఆయన వెంట పలువురు నాయకులు, తదితరులు ఉన్నారు.

కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ కాకా జి. వెంకట స్వామికి భారతరత్న ఇవ్వాలి....

కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం....

రామగుండం (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : దళిత అనగారిన వర్గాలకు స్ఫూర్తి ప్రదాత, కార్మిక ఉద్యమ యోధుడు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పరితపించిన కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జీ వెంకట స్వామి కి, కేంద్ర ప్రభుత్వం భారతరత్న, ఇవ్వాలని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది.కాకా జీ వెంకటస్వామి 95వ. జయంతి ఉత్సవాల సందర్భంగా గోదావరిఖని పట్టణంలోని జిఎం ఆఫీస్ సమీపాన గల, మాజీ కేంద్రమంత్రి, స్వర్గీయ, జి వెంకటస్వామి విగ్రహానికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డాక్టర్ బంగి అనిల్ కుమార్, మాజీ మేయర్ జాలి రాజమణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి,తో కలిసి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పూల. మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు, ఆలిండియా అంబేద్కర్ యువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు మాట్లాడాతూ,భారత ప్రజల ఆశాదీపం, దళిత అనగారిన వర్గాల, స్ఫూర్తి ప్రదాత , తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన కాకా వెంకటస్వామి కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి బొగ్గు గని కార్మికుల కు పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టింది. కాకాజీ వెంకటస్వామియే, అన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్, అనంతరం దళిత బడుగు అన్నగారిన వర్గాల కోసం నిరంతరం పరితపించిన మహోన్నతుడు కాకా వెంకటస్వామి ని అన్నారు.ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి దళితుడు చైతన్యవంతుడై ఆనగారిన వర్గాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, కాంపల్లి. సతీష్, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఇరుగురాల. కృష్ణయ్య, జిల్లా కో కన్వీనర్లు . దుబాసి బొందయ్య, కలువల సంజీవ్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్, బూడిద మహేందర్, సీనియర్ నాయకులు కలవల రాజేశం, కోరే శంకర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-పువ్వులను పూజించే పండుగే "బతుకమ్మ" వేడుకలు ప్రారంభం...

చొప్పదండి,(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) :సంస్కృతి సంప్రదాయాలకు నిలయం తెలంగాణ.. తెలంగాణలో పూలనే పసుపు కుంకుమతో కలిపి గౌరమ్మగా చేసి దేవతగా కొలిచి తొమ్మిది రోజులపాటు పట్టణ పల్లె అనే తేడా లేకుండా బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకుంటారని కళాశాల రెస్పాండెంట్ అమీరిశెట్టి రత్నాకర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శనివారం రోజున ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు,ఉపాధ్యాయిని బృందం రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి,ఆ తర్వాత తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే బతుకమ్మ పాటలతో కోలాటం ఆడారు.ఈ కార్యక్రమంలో కళాశాల రెస్పాండెంట్ అమీరిశెట్టి రత్నాకర్ రెడ్డి,డైరెక్టర్ గుండేటి వెంకటరమణ,డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్,వెంగల హరిప్రసాద్, అధ్యాపక బృందం స్వప్న, రేఖ ,మౌనిక ,జగన్ ,ఆంజనేయులు రాజేష్ ,సతీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీలలో కరీంనగర్ జిల్లా జట్ల విజయకేతనం

కరీంనగర్,(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : రాష్ట్ర స్థాయిలో జరిగిన 68వ ఎస్జిఎఫ్ అండర్ 17 బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలు నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో ఈనెల మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు జరిగాయి ఈ పోటీలలో కరీంనగర్ జిల్లా బాల బాలికల జట్లు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. కరీంనగర్ జిల్లా బాలికల జట్టు సెమీఫైనల్ లో మహబూబ్నగర్ జిల్లా జట్టుపై బాలుర జట్టు హైదరాబాద్ జిల్లా చెట్లపై విజయం సాధించాయి ఈ పోటీలలో కరీంనగర్ జిల్లా బాలికల జట్టు కోచ్ భాను మేనేజర్ బి రాజ్ కుమార్ బాలుర జట్టుకి కోచ్ కలిగేటి శ్రీనివాస్ మేనేజర్ గా రాకేష్ వ్యవహరించారు. ఈ టోర్నమెంట్ అబ్జర్వర్ గా జి శ్రీను పిడి వ్యవహరించడం జరిగినది. పోటీల గెలుపొందిన జట్ల కు కు కోస్గి మున్సిపల్ చైర్ప పర్సన్ అన్నపూర్ణ హరి బహుమతులు ప్రధానం చేశారు. విజయం సాధించిన జట్లను కరీంనగర్ జిల్లా విద్యాధికారి సిహెచ్ జనార్దన్ రావు జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ వేణు కుమార్ పేట టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్ యూనిస్ పాషా జిల్లా ఒలంపిక్ అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్,జనార్దన్ రెడ్డి సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్.సంపత్ రావు కొము రోజు కృష్ణ, బాబు శ్రీనివాస్ పలువురు అభినందించారు.

గాయత్రి అవతారంలో దుర్గ దేవి..

రామడుగు(అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : రామడుగు మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపా ల లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాయత్రి దేవి అవతారంలో దుర్గాదేవి దర్శనం ఇచ్చింది.ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలుసమర్పించారు.అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా మహిళలు బతుకమ్మ ఆడి చెరువులో నిమజ్జనం చేశారు.

చొప్పదండి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షునిగా సీపెల్లి నరేష్

చొప్పదండి, (అక్టోబర్ 05 జనం రిపోర్టర్) : చొప్పదండి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా సిపెల్లి నరేష్ నీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ ఆధ్వర్యంలో ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ హక్కులను కాపాడడంలో, అభివృద్ధి సాధించడంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఆర్నకొండ గ్రామ అధ్యక్షుడిగా మోదుంపెల్లి సంపత్ , ఉపాధ్యక్షులుగా గద్దపాక అనిల్, ప్రధాన కార్యదర్శిగా చిలుముల మహేష్, కార్యదర్శులుగా మోదంపల్లి శేఖర్, ఉదయ్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంజి బాబు, ఎమ్ఎస్పీ ఎస్ (ఎమ్ ఆర్ పి ఎస్)ప్రెసిడెంట్ కొత్తూరు రాజన్న , రామడుగు ప్రెసిడెంట్ చిలుముల లక్ష్మణ్ , ఎంఎస్పిఎస్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ తడగొండ శంకర్ పాల్గొన్నారు.

చత్తీస్ ఘడ్ లో ఎన్కౌంటర్ పేరిట 36 మందిని కాల్చి చంపిన మృత్యు కాండను ఖండించండి.....

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ....

రామగుండం **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్)** :ఛత్తీస్ ఘడ్ రాష్ట్రములో రాష్ట్ర, కేంద్ర పోలీస్ లు 32 మంది కి పైగా మావోయిస్టు పార్టీ వారిని కాల్చి చంపడాన్ని సి.పి.ఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ ఖండిస్తున్నది. నారాయణ పూర్ దంతెవాడ సరిహద్దు నేందురు తులతులి అడవుల్లో మావోయిస్టులు సమావేశం అయినట్లు సమాచారం తో కుంబింగ్ చేసి, ఎన్కౌంటర్ తో కాల్చేశారు. ఇది దుర్మార్గపు చర్య. హోం మంత్రి అమిత్ షా ప్రకటించినట్లు కగార్ ఆపరేషన్ ఎన్కౌంటర్ గా స్పష్టమౌతున్నది. ఈ మధ్యకాలంలో 180 పైగా మృతువాతపడ్డారు. చట్ట ప్రకారంగా అరెస్టుచేయడానికి బదులు విచారణ ద్వారా శిక్షించడానికి బదులు చంపి వేయడం చట్ట వ్యతిరే రాజ్యాంగ వ్యతిరేక చర్యక భావిస్తున్నాం.ఈ విధానాన్ని మాను కోవాలని ప్రభుత్వానికి స్పష్టం చేస్తున్నాం. చట్ట వ్యతిరేక చర్యలకు చట్ట ప్రకారం శిక్షించాలి తప్ప ఇలా రాజ్యం మూకుమ్మడి హత్యాకాండ కు పూనుకోవడం దుర్మార్గ చర్య గా కాదని స్పష్టం చేస్తున్నాం.

కాపు వర్గ అభ్యున్నతికి కృషి చేయాలి:

వంగవీటి శంతన్ కుమార్

పొన్నూరు **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్)** : గుంటూరు జిల్లా పెదకాకాని మండల కేంద్రంలో శనివారం కాపు కార్యాలయ నూతన భవనాన్ని కాపు నాయకుడు వంగవీటి శంతన్ కుమార్ ప్రారంభించారు. అనంతరం వంగవీటి మాట్లాడుతూ కాపు సామాజిక వర్గం ఆర్థిక, రాజకీయంగా ఎదిగేందుకు కార్యాలయం ఉపయుప్తంగా ఉండాలని సూచించారు. కాపు హక్కుల పరిరక్షణ సమితి జాతీయ నాయకుడు కాళీశెట్టి రోశేశ్వరరావు, దాసరి రాము, పాకనాటి రమాదేవి, చదలవాడ వెంకటేష్ నాయుడు, వీరిశెట్టి లక్ష్మీనారాయణ, ఫణి కుమార్ కాపు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ శాలపల్లి రోడ్ వెంటనే బాగు చేయాలి....

రామగుండం **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్)** :ఎన్టీపీసీ శాలపల్లి రోడ్ వెంటనే బాగు చేయాలి పూ ర్తిగా చెడిపోయిన ఎన్టీపీసీ శాలపల్లి రోడ్ వెంటనే బాగు చేయాలి.సీపీఎం నాయకుల డిమాండ్. రామగుండం కార్పొరేషన్ 4వ.డివిజన్ సీపీఎం శాఖ మహాసభ కామ్రేడ్ ఎన్.బిక్షపతి అధ్యక్షతన జరిగింది.గత మూడు సంవత్సరాల్లో పార్టీ కార్యక్రమాలు సమీక్షించుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరిగింది. అనంతరం నూతన కార్యదర్శిగా కామ్రేడ్ పి.నాగలక్ష్మి ని ఏకగ్రీవంగా ఎన్నికోవడమైనది. ఎన్టీపీసీ షాలపల్లి రోడ్డు వెంటనే బాగు చేయాలని కృష్ణానగర్ ఏరియాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మించి, నప్పటికీ పైప్ వేసిన ప్రాంతాల్లో గుంతలను సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ మహా సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.శంకర్ పి. నాగలక్ష్మి, ఎన్. బిక్షపతి, కే రాజకుమార్, ఎండి. షమీం, మామిడాల్ల శంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రాష్ట్రమంత్రి

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చేవెళ్లలో శ్రీధర్ బాబు శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల, **(అక్టోబర్ 05 జనం రిపోర్టర్)** : చేవెళ్ల మండల కేంద్రంలోని ఉపాధ్యాయ ఆత్మీయుల సమ్మేళనం మహనీయుల చిత్రపటాలకు పూల మాలలతో నివాళి అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు , శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి , ఎంఎల్ఏ లు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన అతిథులు. చీఫ్ విప్ మహేందర్ రెడ్డి కామెంట్ : ఉపాధ్యాయులు భావితరాలకు బాటలు వేస్తారు. ప్రభుత్వ, ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబుకు ఎల్లవేళలా అండగా నిలుస్తాం. మంత్రి శ్రీధర్ బాబు కామెంట్స్: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మా గురువులకు నా స్పష్టంగా నమస్కారం. ఉపాధ్యాయుల సమాజానికి మార్గదర్శకులు. సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న ప్రాధాన్యత మరి ఎవరికీ ఉండదు. ప్రభుత్వ పాఠశాలలను చేసేందుకు కృషి చేస్తున్నాం. ప్రైవేట్ పాఠశాలలు ఎందుకు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయో అనే అంశాన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆలోచించాలి. రాష్ట్రం లో మరో నూతన విద్యా విధానం తెస్తాం. అందుకు క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేస్తుంది.317 వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు దసరా లోపే మేలు జరుగుతుంది. ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలను కేటాయించే విధంగా ముఖ్యమంత్రితో చర్చిస్తామని తెలిపారు.

కంచుకోటలో ఎదురు దెబ్బలు

- అబూజ్మడ్లో కీలక నేతలు, శ్రేణులను కోల్పోతున్న మావోయిస్టులు- గత ఆరు నెలల్లో 97 మంది హతం

రాయ్ పూర్: ఛత్తీస్గఢ్లోని అబూజ్మడ్ ప్రాంతం మావోయిస్టులకు కీలకమైన ప్రదేశం. దట్టమైన ఈ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు అధికం. ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఛత్తీస్గఢ్లో 185 మంది మావోయిస్టులు చనిపోగా వారిలో 97 మంది అబూజ్మడ్లోనే మరణించారు. రాష్ట్రంలో అతి పెద్ద మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ శుక్రవారం ఇక్కడే జరిగింది. భద్రతా దళాలతో జరిగిన ఎదురు కాల్పులలో 31 మంది మావోయిస్టులు చనిపోయారు. ఛత్తీస్గఢ్లో మావోయిస్టుల ఏరివేతలో భాగంగా ఈ సంవత్సరం అబూజ్మడ్లో సుమారు యాభై ఆపరేషన్స్ నిర్వహించారు. వాటిలో తొమ్మిది భారీ ఆపరేషన్స్ ఏప్రిల్ నుండే జరిగాయి. వీటిలో 97 మంది మావోయిస్టులు హతమయ్యారు. అబూజ్మడ్, దాని పరిసర ప్రాంతాలలో ఈ ఏడాది నక్సల్స్ ఏరివేతకు అనేక ఆపరేషన్స్ నిర్వహించామని, వీటి కారణంగా మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బ తగిలిందని బస్తర్ రేంజ్ ఐజీ సుందరరాజ్ చెప్పారు. అబూజ్మడ్ కానీ, బస్తర్లోని ఇతర ప్రాంతాలు కానీ ఇక ఎంత మాత్రం మావోయిస్టులకు సురక్షిత ప్రదేశాలు కాకుండా చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. హింసకు స్వస్తి చెప్పి, జన జీవన స్రవంతిలో కలవడం మినహా వారికి మరో మార్గం లేదని అన్నారు. అబూజ్మడ్ అటవీ ప్రాంతంలోని యాభై శాతం ప్రదేశాన్ని తమ అధీనంలోకి తెచ్చుకున్నామని భద్రతా దళాలు అంటున్నాయి. దట్టమైన అబూజ్మడ్ ప్రాంతం నాలుగు వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. నారాయణ్పూర్లోనే ఈ అటవీ ప్రాంతం అధికంగా ఉన్నప్పటికీ బిజాపూర్, దంతెవాడలోని కొన్ని ప్రదేశాలు కూడా ఇందులో కలిసి ఉన్నాయి. మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉండడంలో అబూజ్మడ్లోని అనేక ప్రాంతాలను అధికారులు సర్వే చేయలేకపోయారు. ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇప్పటి వరకూ కేవలం పది శాతం భూమిని మాత్రమే సర్వే చేశారు. జూలై 2న అబూజ్మడ్లో నిషిద్ధ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్జీఏ)కి చెందిన ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. వీరంతా మావోయిస్టు కీలక నేతలకు రక్షణ కవచంలా పనిచేశారు. వీరి తలపై రూ.40 లక్షల రివార్డు ఉంది. కాగా అబూజ్మడ్ అడవులలో సీపీఐ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి బసవరాజ్ అలియాస్ నంబాల కేశవరావు, పొలిట్బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను అలియాస్ భూపతి, దేవ్జీ అలియాస్ తిరుపతి, సెంట్రల్ కమిటీ సభ్యులు కోస అలియాస్ సత్యనారాయణ రెడ్డి,

ఐదు రోజులు గడిచినా బొగ్గు గని కార్మికులకు ఎస్ బి ఐ ధన్ బాద్ బ్రాంచి యూబిఐ బ్యాంకు లో పెన్షన్ జమ చేయకుండా నిర్లక్ష్యం చేయడాన్ని ఖండిస్తున్నాం.....

-ఎస్ బి ఐ బ్యాంక్ కి పెన్షన్ పంపిణీ విధానం రద్దు చేయాలని డిమాండ్.....

-ఏఐటియుసి నాయకులు.

రామగుండం**(అక్టోబర్ 05 జనం రిపోర్టర్)** : రామగుండం: అక్టోబర్ 05.బొగ్గు గని కార్మికులకు ఐదు రోజులు గడిచినా ఇంత వరకు ధన్ బాద్ లోని ఎస్ బి ఐ బ్యాంక్ నిర్లక్ష్యం వల్ల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఉన్న రిటైర్డ్ బొగ్గు గని కార్మికులకు సిఎంపిఎఫ్ పెన్షన్ బ్యాంకు లో జమ చేయలేదని, వెంటనే సిఎంపిఎఫ్ అధికారులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ అధికారులు స్పందించి, సోమవారం లోగా పెన్షన్ జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి లు డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ కు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వచ్చిన సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో మా బ్యాంకు ఖాతా లలో పెన్షన్ లు జమచేయలేదని పేర్కొంటూ, దాదాపు వంద మంది పెన్షన్ దారులు చెప్పడం జరిగింది. అనంతరం వారు గోదావరిఖని లో ఉన్న సిఎంపిఎఫ్ కమీషనర్ కు పెన్షన్ దారులకు పెన్షన్ యూబిఐ బ్యాంకు లో జమ కాలేదని ఆయన దృష్టికి వారు తీసుకెళ్ళగా, కమీషనర్ ఏఐటియుసి నాయకులతో పెన్షన్ డబ్బులు ధన్ బాద్ లోని సిఎంపిఎఫ్ అధికారులు ఎస్.బి.ఐ బ్యాంకు కు పంపించడం జరిగిందని అన్నారని వారు తెలిపారు. సిఎంపిఎఫ్ తప్పిదం ఏమి లేదని, అంతా ధన్ బాద్ లోని ఎస్ బి ఐ బ్యాంక్ లోని సిఎంపిఎఫ్ సెల్ అధికారుల దేనని, ఏదో సాంకేతిక సమస్య వల్ల కొంత మంది కి పెన్షన్ జమకాలేదని కమీషనర్ అన్నారని వారు తెలిపారు. ఇట్టి సమస్య సోమవారం వరకు పరిష్కారం అవుతుందని కమీషనర్ అన్నారని వారు తెలిపారు. పెన్షన్ పంపిణీ లో సిఎంపిఎఫ్ విధానం సరిగా లేదని వారు కమీషనర్ కు వివరించారు. ఏ బ్యాంకు కు ఆ బ్యాంకు కు పెన్షన్ జమ చేయకుండా సిఎంపిఎఫ్ అధికారులు పని సులువు గా కావడం కోసం కేవలం ఎస్ బి ఐ కి పంపడం సరైన విధానం కాదని వారు ఆరోపించారు. పెన్షన్ కోసం రిటైర్డ్ ఉద్యోగులు తమ స్వంత గ్రామాల నుంచి రవాణా ఖర్చులు పెట్టుకొని రావడం తో పాటు వారు తీవ్ర అనారోగ్య సమస్యలతో బ్యాంకు లకు రావడం వల్ల అనేక అవస్తలు పడుతున్నారని వారు పేర్కొన్నారు. సిఎంపిఎఫ్ అధికారులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ అధికారులు స్పందించి బొగ్గు గని విశ్రాంత కార్మికుల కు ఒకె బ్యాంకు కు కాకుండా యూబిఐ తో పాటు ఇతర బ్యాంకులకు విడివిడిగా పెన్షన్ డబ్బులు ఆయా ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎస్ బి ఐ బ్యాంక్ కి పెన్షన్ పంపిణీ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ తో కలిసి సిఎంపిఎఫ్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు పడాల కనకరాజు, చెప్యాల మహేందర్ రావు, ఆర్ రాజేశ్వరరావు, మోరె సమ్మయ్య తో పాటు రిటైర్డ్ కార్మికులు పాల్గొన్నారు.

జమ్మూకశ్మీర్లో బీజేపీ పరిస్థితి ఏంటి..

2024: ఎగ్జిట్ పోల్ రిజల్ట్స్ వచ్చేశాయ్.. పదేళ్ల తరువాత జమ్మూ కశ్మీర్లో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీ విజయ సాధిస్తుందనే అంచనాలను ప్రకటించేశాయ్.. ప్రజలు ఏ పార్టీకి జై కొట్టారు.. ఏ పార్టీ అత్యధిక సీట్లు సాధించనుంది.. ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.. వంటి పూర్తి వివరాలను ఎగ్జిట్ పోల్ రిజల్ట్స్ రిపోర్ట్లో ప్రకటించేసింది పీపుల్స్ పల్స్ సర్వే. ఈ సంస్థ జమ్మూ కశ్మీర్, హర్యానాలో సర్వే నిర్వహించింది. హర్యానాలో కాంగ్రెస్దే గెలుపు అని అంచనా వేసింది. అలాగే జమ్మూ కశ్మీర్లోనూ నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమిదే హవా అని తేల్చింది. జమ్మూ కశ్మీర్కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హోదా తొలగింపు తరువాత తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. మూడు విడతలలో ముగిసిన ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడనున్నాయి. పీపుల్స్ పల్స్ సర్వే అంచనాల ప్రకారం.. జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో ఏ పార్టీ కూడా సొంతంగా మ్యాజిక్ ఫిగర్ 46 స్థానాలు పొందే అవకాశాలు లేవు. అయితే కలిసి పోటీ చేసిన నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ పార్టీలకు వచ్చే సీట్లతో ఆ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఏ పార్టీకి ఎన్ని స్థానాలు..

అసెంబ్లీ ఎన్నికల్లో జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమి 46-50 స్థానాలు, బీజేపీ 23-27 స్థానాలు, జేకేపీడీపీ 7-11 స్థానాలు, ఏఐపీ 0-1, ఇతరులు 4-5 స్థానాలు గెలిచే అవకాశాలున్నట్లు సర్వేలో తేలింది. జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమిలో జేకేఎన్ఎస్ 33-35, కాంగ్రెస్ 13-15 స్థానాలు గెలవవచ్చు అని అభిప్రాయపడింది.

జేకేఎన్సీ 29 శాతం, కాంగ్రెస్ 14 శాతం, బీజేపీ 24 శాతం, జేకేపీడీపీ 16 శాతం, ఏఐపీ 5 శాతం, ఇతరులు 12 శాతం ఓట్లు పొందవచ్చని సర్వేలో తేలింది. కలిసి పోటీ చేసిన జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమికి 43 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నాయి. ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం ప్లస్ ఆర్ మైనస్ మార్జిన్ ఉండే అవకాశాలున్నాయి. జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా ఎవరికి ప్రాధాన్యతిస్తారని సర్వేలో కోరగా జేకేఎన్సీ నేత, మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు సుమారు 28 శాతం మంది మద్దతిచ్చారు. ఆయన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందనే అభిప్రాయాన్ని ఓటర్లు వెలిబుచ్చారు. ఒమర్ అబ్దుల్లా తండ్రి, రాష్ట్ర సీనియర్ నేత, మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లాకు సుమారు 2 శాతం మందే మద్దతిచ్చారు. జేకేపీడీపీ అధినేత, మాజీ సీఎం మెహబూబా ముఫ్తీకి, ఏఐపీ అధినేత లోక్సభ సభ్యులు రషీద్కు చెరో 8 శాతం మద్దతు సర్వేలో కనిపించింది. కాంగ్రెస్-జేకేఎన్సీ మధ్య పొత్తు ఈ ఎన్నికల్లో కీలకంగా పనిచేసింది. దాదాపు 46 శాతం మంది కాంగ్రెస్-జేకేఎన్సీ కూటమి తమ ప్రయోజనాలకు ఉత్తమంగా ఉపయోగ పడుతుందని విశ్వసించారు. జమ్మూకాశ్మీర్లో జేకేఎన్సీ పార్టీకి 30-35 సీట్లు వస్తాయి. కాంగ్రెస్ పార్టీకి 15 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఇక పీడీపీకి కాంగ్రెస్ కన్నా ఎక్కువ శాతం ఓట్లు వచ్చి.. సీట్ల సంఖ్య మాత్రం తక్కువగా ఉంటుందని పీపుల్స్ పల్స్ సర్వే పేర్కొంది. గత ఎన్నికల్లో పీడీపీ-బీజేపీ కలిసి జమ్మూ కశ్మీర్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసింది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం. ఆర్టికల్ 370 ఎత్తివేయడంపై కశ్మీర్ వాసులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. దీనికి తోడు నిరుద్యోగ సమస్య, మౌలిక వసతుల లేమి, అధిక ధరలు, రాష్ట్ర హోదా లేకుండా న్యాయం జరగదని అక్కడి ప్రజలు విశ్వసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జమ్మూ కశ్మీర్కు అనేక హామీలు ఇచ్చింది. రాష్ట్ర హోదా కూడా ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ, ఆ హామీని ఆలస్యం చేసింది. దీంతో బీజేపీపై అక్కడి ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు.

పీజీ వైద్య విద్య ప్రవేశాలు ఎన్నడో?

-ఇంకా నోటిఫికేషన్ ఇవ్వని ఆరోగ్య వర్సిటీ..

అఖిలభారత కోటాకు పూర్తయిన రిజిస్ట్రేషన్

-యూజీ ప్రవేశాల్లో బిజీగా ఉన్న హెల్త్ వర్సిటీ

-స్థానికత జీవోతో రాష్ట్ర విద్యార్థులకు నష్టం

-వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని మెడికోల విజ్ఞప్తి

హైదరాబాద్,: రాష్ట్రంలో వైద్యవిద్య పీజీ ప్రవేశాలపై ఇంతవరకు స్పష్టత రాలేదు. హెల్త్ యూనివర్సిటీ నుంచి నోటిఫికేషన్ రాకపోవడంపై నీట్ పీజీ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పీజీ ఆలిండియా కోటా సీట్లకు మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ (ఎంసీసీ) ఇప్పటికే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసింది. పీజీ కౌన్సెలింగ్ షెడ్యూల్ను త్వరలోనే విడుదల చేస్తామని పేర్కొంది. ఆలోగా మనదగ్గర కూడా ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ ఇవ్వాలి. నీట్ పీజీ ఎంట్రెన్స్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రిజిస్ట్రేషన్కు అవకాశం కల్పించాలి. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలతో పాటు డీమ్డ్, సెంట్రల్ వర్సిటీల్లో 50 శాతం సీట్లను ఆలిండియా కోటా కింద భర్తీ చేస్తారు. మిగిలిన 50 శాతం సీట్లను ఆయా రాష్ట్రాల హెల్త్ వర్సిటీలు భర్తీ చేస్తుంటాయి. మిగతా అన్ని రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, లోకల్ మెరిట్ జాబితాను విడుదల చేశాయి. కానీ, మనదగ్గర ఇంతవరకు నోటిఫికేషన్ ఎందుకు విడుదల చేయలేదని వైద్యవిద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నీట్ పీజీ మెరిట్ జాబితాను విడుదల చేయకపోవడంతో ఇతర రాష్ట్రాల్లో కౌన్సెలింగ్లో పాల్గొనాలా? వద్దా? అన్న విషయాన్ని తేల్చుకోలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మన దగ్గర స్థానికత జీవో కారణంగా యూజీ ప్రవేశాల ప్రక్రియ చాలా ఆలస్యంగా ప్రారంభమైంది. ఆ ప్రక్రియలో హెల్త్ వర్సిటీ బిజీగా ఉంటోందని, అందుకే పీజీ ప్రవేశాలపై స్పష్టత ఇవ్వలేదని వైద్యవర్గాలు వెల్లడించాయి.

స్థానికత జీవోతో తీవ్ర నష్టం..

స్థానికత జీవో ప్రకారం.. ప్రస్తుతం వైద్యవిద్య ప్రవేశాలకు ముందు వరసగా నాలుగేళ్ల పాటు రాష్ట్రంలో చదివి ఉండాలి. అంటే పీజీ వైద్యవిద్య ప్రవేశాల్లో కేవలం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ చేసిన విద్యార్థులే అర్హులవుతారు. తెలంగాణ స్థానికత ఉండి ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారంతా స్థానికేతరులుగా మారిపోనున్నారు. ఆలిండియా టాప్ ర్యాంకర్లు సహజంగా ఎయిమ్స్, జిప్మర్ లాంటి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో చదివేందుకు ఆసక్తి చూపుతారు. అండర్ గ్రాడ్యుయేషన్లో ఆలిండియా 15 శాతం కోటా కింద సీటు వస్తే దేశంలోని ఏ రాష్ట్రంలో సీటొస్తే అక్కడే వైద్యవిద్యను పూర్తిచేస్తారు. రాష్ట్రం నుంచి ఏటా 150-200 మంది విద్యార్థులు ఆలిండియా కోటా సీట్లకు పోటీ పడడమే కాకుండా.. ఎక్కడ సీటు వస్తే అక్కడికి వెళ్లి వైద్యవిద్యను పూర్తి చేసి వస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ తీసుకొచ్చిన తాజా స్థానికత జీవో ప్రకారం ఇప్పుడు వారంతా స్థానికేతరులుగా మారతారు. రాష్ట్రంలో పీజీ వైద్యవిద్యను అభ్యసించే అవకాశాన్ని కోల్పోతారు. అన్నింటికీ మించి అసలు దరఖాస్తు చేసుకునే అర్హత కూడా వారికి ఉండదు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి 2548 పీజీ సీట్లున్నాయి. ఇందులో 1676 డాక్టర్ ఆఫ్ మెడిసిన్ (ఎండీ), 848 మాస్టర్ ఆఫ్ సర్జరీ (ఎంఎస్), 23 పీజీ డిప్లొమో సీట్లు ఉన్నాయి.

వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి: ఓ పీజీ అభ్యర్థి

కాళోజీ హెల్త్ యూనివర్సిటీ తక్షణమే పీజీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవకాశం కల్పించాలి. ఇప్పటికే పొరుగు రాష్ట్రాల్లో మెరిట్ జాబితాను కూడా విడుదల చేశారు. నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందా? అని హెల్త్ వర్సిటీ వెబ్సైట్ను చూస్తున్నాం. వర్సిటీకి ఫోన్ చేసినప్పటికీ ఎవరూ స్పందించడం లేదు. తక్షణమే వైద్య మంత్రి స్పందించి, నోటిఫికేషన్ విడుదలయ్యేలా చొరవ తీసుకోవాలి.

మేడిగడ్డ తుది నివేదికపై విజిలెన్స్ కసరత్తు

-మాజీ ఈఎన్సీ మురళీధర్రావు నుంచి వివరాల సేకరణ

-రేపు, ఎల్లుండి మరికొందరు నుంచి సమాచారం

హైదరాబాద్, : కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి గల కారణాలపై తుది నివేదిక అందించడానికి వీలుగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కసరత్తును ముమ్మరం చేసింది. మేడిగడ్డ బ్యారేజీతో ముడిపడిన అంశాలపై వివరాలు సేకరణకు వీలుగా శనివారం అధికారులను పిలిపించింది. ఈ మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ముందు మాజీ ఈఎన్సీ(జనరల్) సి.మురళీధర్ రావు, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ అజ్మల్ఖాన్ హాజరయ్యారు. మేడిగడ్డ నిర్మాణంలో మార్పులు, చేర్పులకు ఆదేశాలు ఇచ్చింది ఎవరు? సవరణ అంచనాలకు ఆమోదం తెలిపిందెవరూ? మేడిగడ్డ నిర్మాణ సంస్థకు బ్యాంకు గ్యారంటీలు విడుదల చేయాలని ఆదేశించింది ఎవరు? వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక ఈనెల 7న ఈఎన్సీ(వో అండ్ ఎం), రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటీ సభ్యుడు బి.నాగేంద్రరావు, 8వ తేదీన సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) మాజీ చీఫ్ ఇంజనీర్(సీఈ) టి.శ్రీనివాస్, వి.ఫణీభూషణ్ శర్మ నుంచి విజిలెన్స్ వివరాలు కోరనుంది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వైఫల్యాలకు గల కారణాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సంస్థ ప్రాథమిక, మధ్యంతర నివేదికలు కాళేశ్వరం విచారణ కమిషన్ అందించగా... తుది నివేదికను సమర్పించడానికి అవసరమైన వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకోవడానికి వీలుగా కసరత్తును చేపట్టింది.

4 సిక్సులు.. 2 ఫోర్లు.. 222 స్ట్రైక్‌రేట్‌తో రషీద్ ఖాన్ జిగిరి దోస్త్ బీభత్సం..

ఆఫ్ఘనిస్థాన్ వెటరన్ స్పిన్నర్, టీ20 కెప్టెన్ రషీద్ ఖాన్ పెళ్లి చేసుకున్నాడు. అతని వివాహం అక్టోబరు 3న కాబూల్‌లో జరిగింది. ఈ వేడుకలో ఆఫ్ఘన్ క్రికెట్ టీం సహచరులు చాలా మంది హాజరయ్యారు. అయితే వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో ఒక ఆటగాడు మాత్రం విధ్వంసం సృష్టించిన ఆఫ్ఘన్ ఆటగాడు పెళ్లిలో కనిపించలేదు. ఆఫ్ఘన్ జట్టు ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ నాకౌట్ మ్యాచ్‌లో భారీ విధ్వంసం సృష్టించాడు. అక్కడ అతని 18 బంతుల ఇన్నింగ్స్ జట్టు గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. అతని ఇన్నింగ్స్‌తో పాటు, మొయిన్ అలీ ఆల్ రౌండ్ ప్రదర్శన ఆధారంగా, గయానా అమెజాన్ వారియర్స్ వరుసగా రెండవ సార్రూ% ఫైనల్స్‌కు చేరుకుంది.

మెరిసిన మొయిన్..

ప్రొవిడెన్స్‌లో జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో బార్బడోస్ రాయల్స్‌తో గయానా తలపడుతోంది. వెస్టిండీస్ టీ20 కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ సారథ్యంలోని బార్బడోస్ జట్టు ఈ మ్యాచ్‌లో బ్యాట్‌తో ప్రత్యేకంగా ఏం చేయలేకపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు 20 ఓవర్లలో 148 పరుగులు మాత్రమే చేయగలిగింది. నాకౌట్ మ్యాచ్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఇది భారీ స్కోరు కాదు. దీనికి కారణం గయానా స్పిన్నర్లు. ఆర్థికంగా బౌలింగ్‌తో పాటు వికెట్లు కూడా తీశారు. ఇందులో ఇంగ్లాండ్ మాజీ ఆల్ రౌండర్ మొయిన్ అలీ ముందంజలో ఉన్నాడు. ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన మొయిన్‌కు %జూూ% సీజన్ మంచిదని నిరూపితమైంది. అతని ఆఫ్-బ్రేక్ బౌలింగ్‌కు సమాధానం లేని ఈ మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. మొయిన్ కెప్టెన్ పావెల్ సహా 2 టాప్ ఆర్డర్ వికెట్లు పడగొట్టాడు. కేవలం 24 పరుగులే ఇచ్చాడు. రాయల్స్ జట్టు 148 పరుగులకు చేరుకోగలిగితే దానికి కారణం డేవిడ్ మిల్లర్. గత మ్యాచ్‌లో విధ్వంసకర హాఫ్ సెంచరీ సాధించిన మిల్లర్ ఈసారి కూడా మంచి ఇన్నింగ్స్ ఆడి 26 బంతుల్లో 36 పరుగులు చేశాడు. 19వ ఓవర్‌లో అతను అవుటైన వెంటనే, మిగిలిన బ్యాట్స్‌మెన్స్ మరో 9 పరుగులు మాత్రమే జోడించగలిగారు.

గుర్బాజ్ బీభత్సం..

ఆ తర్వాత, గయానా వంతు వచ్చింది. గుర్బాజ్ వచ్చిన వెంటనే బౌండరీలతో విరుచుకపడ్డాడు. పవర్‌ప్లేలో 5వ ఓవర్ చివరి బంతికి గుర్బాజ్ ఔటయ్యాడు. గుర్బాజ్ కేవలం 18 బంతుల్లో 4 అద్భుతమైన సిక్సర్లతో పాటు 2 ఫోర్లు కూడా కొట్టాడు. విశేషమేమిటంటే, అతను ఔటైనప్పుడు జట్టు వద్ద 54 పరుగులు మాత్రమే ఉన్నాయి. అందులో 40 గుర్బాజ్ నుంచి వచ్చాయి. గుర్బాజ్ వేగవంతమైన ప్రారంభాన్ని అందించాడు. దానిని మొయిన్, షే హోప్ ముందుకు తీసుకెళ్లారు. మొయిన్ జాగ్రత్తగా ఆడాడు. కానీ, హోప్ గుర్బాజ్ లాగా ఆవేశంగా బ్యాటింగ్ చేశాడు. విజయానికి ముందు హోప్ కేవలం 2 పరుగులకే అవుటయ్యాడు. అతను 33 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 56 పరుగులు చేయగా, మొయిన్ 44 పరుగులు చేసి జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లి అజేయంగా నిలిచాడు.

128 ఫోర్లు, 73 సిక్సర్లు.. గ్వాలియర్‌లో గర్జించనున్న టీ20 సునామీ.. బరిలోకి దిగితే, బరాబర్ దంచుడే

: గ్వాలియర్‌లో బంగ్లాదేశ్‌తో జరగనున్న తొలి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ కంటే ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. భారత్‌కు చెందిన ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్ తన బ్యాట్‌తో ప్రత్యర్థి జట్టు బౌలర్లపై బీభత్సం చేస్తుంటాడు. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 3-మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో మొదటి మ్యాచ్ రేపు అంటే అక్టోబర్ 6 న గ్వాలియర్‌లో రాత్రి 7:00 గంటలకు జరగనుంది. బంగ్లాదేశ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ఎందరో గొప్ప ఆటగాళ్లకు అవకాశం లభించింది. ఇటువంటి పరిస్థితిలో, ప్రాబబుల్ ప్లేయింగ్ 11ను ఎంపిక చేయడం అంత సులభం కాదు.

ఓపెనర్‌గా యశస్వి జైస్వాల్ కంటే ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్..

బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో విధ్వంసం సృష్టించాలని తుఫాన్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ తహతహలాడుతున్నాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్‌తో కలిసి అభిషేక్ శర్మ ఓపెనింగ్ చేయగలడు. క్షణాల్లో మ్యాచ్‌ని మార్చడంలో అభిషేక్ శర్మ నిపుణుడు. అభిషేక్ శర్మ కూడా ఎంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్ అని నిరూపించాడు. అభిషేక్ శర్మకు చాలా వేగంగా పరుగులు చేయగల సత్తా ఉంది. అభిషేక్ శర్మ బ్యాట్‌తో భారీ సిక్సర్లు చాలా ఈజీగా బాదేస్తుంటాడు. అభిషేక్ శర్మ క్రీజులోకి రాగానే పెద్దపెద్ద బౌలర్లను కూడా నాశనం చేయడం మొదలుపెట్టాడు. అభిషేక్ శర్మ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ కాగా, సంజు శాంసన్ కుడిచేతి వాటం బ్యాటింగ్ చేస్తున్నాడు. టీమిండియా ఈ లెఫ్ట్ హ్యాండ్ అండ్ రైట్ హ్యాండ్ కాంబినేషన్ ఓపెనింగ్‌లో సూపర్‌హిట్ అవుతుంది. అభిషేక్ శర్మ భారత్ తరపున ఇప్పటి వరకు 5 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు.

బౌలర్లపై దయ చూపని అభిషేక్..

పవర్ ప్లేలో అభిషేక్ శర్మకు బౌలింగ్ చేయాలని ప్రపంచంలోని ఏ బౌలర్ కూడా ఇష్టపడడు. అభిషేక్ శర్మ కిల్లర్ బ్యాటింగ్ ముందు బౌలర్లు అసహాయంగా కనిపిస్తుంటారు. అభిషేక్ శర్మ ప్రత్యర్థి జట్టు బౌలర్లపై ప్రతాపం చూపిస్తుంటాడు. క్రీజులోకి వచ్చిన అభిషేక్ శర్మ తన తుఫాన్ బ్యాటింగ్‌తో ప్రత్యర్థి జట్టు బౌలింగ్‌ను ధ్వంసం చేశాడు. : బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో అభిషేక్ శర్మ సెంచరీ సాధించగలడు. వేగంగా పరుగులు సాధించడంతోపాటు ఫోర్లు, సిక్సర్ల మోత మోగించే అద్భుత సామర్థ్యం 2024 అభిషేక్ శర్మకు ఉంది.

టీ20 క్రికెట్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్..

అభిషేక్ శర్మ 5 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో 31.0 సగటు, 174.65 స్ట్రైక్ రేట్‌తో 9 ఫోర్లు, 9 సిక్స్‌లతో సహా 124 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టీ20లో అభిషేక్ శర్మ 1 సెంచరీ సాధించాడు. ఇది కాకుండా, అభిషేక్ శర్మ 63 ఐపిఎల్ మ్యాచ్‌లలో 155.13 స్ట్రైక్ రేట్‌తో 1376 పరుగులు చేశాడు. ఇందులో 128 ఫోర్లు, 73 సిక్సర్లు ఉన్నాయి. ఐపీఎల్‌లో అభిషేక్ శర్మ 7 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఐపీఎల్‌లో అభిషేక్ శర్మ అత్యుత్తమ స్కోరు 75 పరుగులుగా నిలిచింది.

భారత్‌కు భంగపాటు.. న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం

తొలి మ్యాచ్‌లో భారత్ ఘోర ఓటమి

కివీస్ సునాయస విజయం

బ్యాటింగ్ వైఫల్యంతో టీమ్‌ఇండియా కుదేలు

మహిళల టీ20 ప్రపంచకప్

మహిళల టీ20 ప్రపంచకప్ వేటను భారత్ ఓటమితో ప్రారంభించింది.

దుబాయ్: భారీ ఆశలతో మహిళల టీ20 ప్రపంచకప్ టోర్నీకి వెళ్లిన భారత క్రికెట్ జట్టుకు తొలి మ్యాచ్‌లోనే ఘోర పరాభవం ఎదురైంది. మొదటి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేనకు న్యూజిలాండ్ షాకిచ్చింది. దుబాయ్ లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో కివీస్ అమ్మాయిలు.. భారత్‌ను 58 పరుగుల తేడాతో ఓడించి టోర్నీలో ఘనంగా బోణీ కొట్టారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 160 పరుగులు చేసింది. కెప్టెన్ సోఫీ డివైన్ (36 బంతుల్లో 57 నాటౌట్, 7 ఫోర్లు) ధనాధన్ ఆటతో విరుచుకుపడగా ఓపెనర్ ప్లిమ్మర్ (23 బంతుల్లో 34, 3 ఫోర్లు, 1 సిక్స్) వేగంగా ఆడింది. భారత బౌలర్లలో రేణుకా సింగ్ (2/27) రాణించింది. లక్ష్య ఛేదనలో భారత్ 19 ఓవర్లలో 102 పరుగులకే కుప్పకూలింది. భారత్ తరఫున ఒక్క బ్యాటర్ కూడా 20 పరుగుల మార్కును అందుకోలేకపోయారు. హర్మన్‌ప్రీత్ కౌర్ (15) టాప్ స్కోరర్. కివీస్ పేసర్ రొస్‌మెరీ మెయిర్ (4/19), లీ తహుహు (3/15), ఈడెన్ కార్సన్ (2/34) ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. డివైన్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

రాణించిన డివైన్, ప్లిమ్మర్..

మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ ఆది నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు సూజి బేట్స్ (27), ప్లిమ్మర్ తొలి వికెట్‌కు 7.4 ఓవర్లలోనే 67 పరుగులు జతచేశారు. వీరి దూకుడుతో 6.4 ఓవర్లలోనే ఆ జట్టు అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని పూర్తిచేసింది. తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో నాలుగో బంతికి బేట్స్‌ను ఔట్ చేసి ఈ జోడీని విడదీసింది. మరుసటి ఓవర్లోనే ప్లిమ్మర్.. ఆశా శోభన బౌలింగ్‌లో స్మృతి మంధానకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. ఆ తర్వాత కివీస్ ఇన్నింగ్స్ కాస్త నెమ్మదించింది. డివైన్ సింగిల్స్‌కే పరిమితమైంది. అమెలియా కెర్ (13)ను రేణుకా వెనక్కి పంపింది. కానీ దీప్తి శర్మ 18వ ఓవర్లో బ్రూక్ హాలిడే (16) రెండు ఫోర్లు కొట్టగా డివైన్ కూడా ఓ బౌండరీ బాది స్కోరు వేగాన్ని పెంచింది. ఆఖరి ఓవర్లో మూడో బంతిని బౌండరీకి తరలించిన డివైన్.. హాఫ్ సెంచరీని పూర్తిచేసుకుంది.

భారత్ టపటప..

మోస్తరు లక్ష్య ఛేదనలో భారత్ రెండో ఓవర్ నుంచే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. స్టార్ బ్యాటర్ షఫాలీ వర్మ (2) రెండో ఓవర్ తొలి బంతికే ఈడెన్ కార్సన్‌కు రిటర్న్ క్యాచ్ ఇవ్వడంతో భారత వికెట్ల పతనం మొదలైంది. ఇన్నింగ్స్ తొలి బంతినే బౌండరీకి తరలించిన స్మృతి మంధాన (12) కూడా కార్సన్ 5వ ఓవర్లో గ్రీన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరింది. మెయిర్ 6వ ఓవర్లో హర్మన్‌ప్రీత్ వికెట్ల ముందు దొరికిపోయింది. టీమ్‌ఇండియా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్న జెమీమా రోడ్రిగ్స్ (13), రిచా ఘోష్ (12) తీవ్రంగా నిరాశపరిచారు. సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (13), బౌలింగ్ ఆల్‌రౌండర్ పూజా వస్త్రకార్ (8) సైతం విఫలమయ్యారు. ఈ టోర్నీలో భారత్.. ఆదివారం దాయాది పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉంది.

సంక్షిప్త స్కోర్లు

న్యూజిలాండ్: 20 ఓవర్లలో 160/4 (డివైన్ 57 నాటౌట్, ప్లిమ్మర్ 34, రేణుకా 2/27, ఆశా 1/22)

భారత్ : 19 ఓవర్లలో 102 ఆలౌట్ (హర్మన్‌ప్రీత్ 15, జెమీమా 13, మెయిర్ 4/19, తహుహు 3/15)

టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా బరిలోకి దిగిన టీమ్‌ఇండియాకు బ్యాటింగ్ వైఫల్యంతో న్యూజిలాండ్ చేతిలో పరాభవం తప్పలేదు. కివీస్ నిర్దేశించిన 161 పరుగుల మోస్తరు లక్ష్య ఛేదనలో భారత టాపార్డర్ దారుణంగా విఫలమవడంతో ఓటమి అనివార్యమైంది. స్మృతి మంధాన, షఫాలీ వర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ తీవ్రంగా నిరాశపరిచారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న కివీస్.. టోర్నీని ఘనంగా మొదలుపెట్టింది.

చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్.. సంచలన రికార్డు బ్రేక్!

ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ ఉత్కంఠగా సాగుతోంది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అక్టోబర్ 4న శుక్రవారం న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ అనూహ్యంగా ఓడిపోయింది. మొట్టమొదటి సీనియర్ ఉమెన్స్ ఐసీసీ టైటిల్ గెలవాలనే కసితో ఉన్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(34)కి ఊహించిన ఫలితం దక్కలేదు. అయితే ఈ మ్యాచ్‌లో భారత కెప్టెన్ కొన్ని అరుదైన రికార్డులు సొంతం చేసుకుంది. ఆమె ఖాతాలో చేరిన రికార్డులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డివైన్ టాస్ గెలవడంతో ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. దూకుడుగా ఆడి న్యూజిలాండ్ భారీ స్కోరు చేసింది. అనంతరం భారత్ టార్గెట్‌ని అందుకోలేకపోయింది. 58 పరుగుల తేడాతో ఓడిపోయింది. టోర్నీలో గ్రూప్ ఏలో ఉన్న భారత్ రానున్న మ్యాచుల్లో పాకిస్థాన్ (అక్టోబర్ 6), శ్రీలంక (అక్టోబర్ 9), ఆస్ట్రేలియా (అక్టోబర్ 13)తో తలపడనుంది.

చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్

%మహిళల టీ20 ప్రపంచకప్‌లో నాలుగు ఎడిషన్లలో భారత్‌కి నాయకత్వం వహించిన తొలి భారత కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్ నిలిచింది. గతంలో మిథాలీ రాజ్ మూడు టోర్నమెంట్లలో భారత్‌కు కెప్టెన్‌గా ఉంది. మొదటి రెండు ఎడిషన్‌లలో ఝులన్ గోస్వామి జట్టును నడిపించింది.

మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు నాయకత్వం వహించిన కెప్టెన్లు

హర్మన్‌ప్రీత్ కౌర్: 4 ప్రపంచ కప్‌లు (2018, 2020, 2023, 2024)

మిథాలీ రాజ్: 3 ప్రపంచ కప్‌లు (2012, 2014, 2016)

ఝులన్ గోస్వామి: 2 ప్రపంచ కప్‌లు (2009, 2010)

టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ప్రయాణం

2012, 2014, 2016లో గ్రూప్ దశలోనే భారత జట్టు వెనుదిరిగింది. అయితే 2009, 2010 ప్రపంచకప్‌లో ఝులన్ కెప్టెన్సీలో భారత్ సెమీ-ఫైనల్ వరకు చేరింది. అనంతరం హర్మన్‌ప్రీత్ టీ20 ఫార్మాట్ కెప్టెన్‌గా బాధ్యతలు అందుకుంది. ఆమె కెప్టెన్సీలో భారతదేశం 2018, 2023లో సెమీ-ఫైనల్‌కు చేరుకుంది. అయితే వరుసగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది.

టైటిల్‌కి ఒక్క అడుగు దూరంలో హర్మన్‌ప్రీత్ సారథ్యంలో భారత్ మొట్టమొదటిసారి 2020 టీ20 ఉమెన్స్ వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరింది. %వీజ+%లో జరిగిన టైటిల్ పోరులో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది.

తొమ్మిది టీ20 వరల్డ్‌కప్‌లు ఆడిన హర్మన్‌ప్రీత్

హర్మన్‌ప్రీత్ చాలా కాలంగా టీ20 క్రికెట్‌లో రాణిస్తోంది. తొమ్మిది టీ20 ఎడిషన్‌లలో ఆడిన మొట్టమొదటి భారత ప్లేయర్‌గా రికార్డు అందుకుంది. 2009 నుంచి తొమ్మిది టీ20 ప్రపంచ కప్‌లు ఆడిన ప్లేయర్లు ప్రపంచంలో ఆరుగురు మాత్రమే ఉన్నారు. వీరిలో సోఫీ డివైన్, సుజీ బేట్స్, ఎల్లీస్ పెర్రీ, స్టాఫైన్ టేలర్, చమరి ఆటపట్టు సరసన హర్మన్‌ప్రీత్ కూడా ఉంది. హర్మన్‌ప్రీత్ అత్యధిక ఉమెన్స్ టీ20

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com